# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 7, మే 2023 16 పేజీలు









సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

నివాళు లర్పించిన గంగుల, వినోద్‌కుమార్, కలెక్టర్, ఎస్పీలు

## ఆర్మీ జవాన్ అనిల్‌కు
# కన్నీటి వీడ్కోలు





సిరిసిల్ల బ్యూరో, మే 06, ప్రభాతవార్త: ఆర్మీ జవాన్ పబ్బాల అనిల్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. రెండు రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రమాద సంఘటనలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అనిల్ మృతి చెందిన సంగతి తెలిసిందే. అనిల్ పార్థివదేహం శనివారం స్వగ్రామానికి తెచ్చారు. అనిల్ పార్థివదేహం రాగానే కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కంట తడిపెట్టారు.

2లో..

# త్వరితగతిన ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

2లో...



చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

జిల్లాకలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: త్వరితగతిన ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.







# ఆర్మీ జవాన్ అనిల్‌కు కన్నీటి వీడ్కోలు

మొదటి పేజి తురువాయి..

అనిల్ పార్థివదేహం వద్ద బార్య, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. జై జైవాన్... అనిల్ అమరహే అనే నినాదాలతో మారుమోగింది. అనిల్ పార్థివ దేహానికి రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓ పవన్ కుమార్, ఆర్మీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అధికార లాంచనాలతో అనిల్ అంత్యక్రియలను నిర్వహించారు. అమరుడు అనిల్ అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అమర జవాన్ పబ్బాల అనిల్ అమరహే అంటూ నినదించారు.



## జనసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జనసేన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం హమాలీ కూలీలకు, రైతులకు, మహిళా కూలీలకు సల్ల, మజ్జీగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎండి. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సహస్రనామార్చన

**తిమ్మాపూర్, ప్రభాత వార్త** తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ గ్రామంలో గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం సహస్రనామార్చనం నిర్వహించారు. గురుస్వామి జాప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మూల విరాట్ కు పాలాభిషేకం చేసి చందనం వేశారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో దీక్షాపరులు బుర్ర అంజయ్య, పురం శెట్టి అనోహర్, వీర్ల మహేష్, సిరిసిల్ల కుమార్, కంది రాజుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఫ్యాక్టరీ ఎలా నిర్మిస్తారు

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

**వెల్గటూర్,ప్రభాతవార్త :** ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇథనాల్ ఫ్యాక్టరీని ఎలా నిర్మిస్తారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పాసిగామ, స్తంభంపెల్లి, వెంకటాపూర్, వెల్గటూర్ గ్రామాల సమీపంలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ బాధిత గ్రామాల ప్రజలకు మద్దతు ప్రకటించి, పరిశ్రమ నిర్మాణ స్థలాన్ని ఆయన శనివారం పరిశీలించారు. మేము, మా తాతలు, తండ్రులు ఇక్కడే బ్రతికినం, వ్యవసాయం, కూలీనాలి చేసుకొని బ్రతుకుతున్నాం విషవాయువులు వెదజల్లే ఈ ఇథనాల్ ఫ్యాక్టరీతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఈ పరిశ్రమ ఇక్కడ వద్దని మేము ఎంత చెప్పిన మమ్మల్ని ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సమీపంలో ఉన్న గ్రామ ప్రజల ప్రజాభిప్రాయం సేకరించకుండా ఈ పరిశ్రమ నిర్మాణం చేయాలంటే చదునైన ప్రాంతాన్ని ఎంపిక చేయాల్సి ఉంటుందని, కానీ ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు ఎంపిక చేసిన స్థలాన్ని చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలంటే మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుమతి, ఈ గుట్టబోరు చదును చేయడానికి మైనింగ్ శాఖ, ఈ ఫ్యాక్టరీకి అవసరమైన ఒక టిఎంసి నీటిని వాడుకోవడానికి సాగు నీటిపారుదల శాఖ అనుమతి అవసరం అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. రూ.13 కోట్లతో ఈ స్థలం గుట్టబోరులు చదును చేసే కంటే చదునైన భూమి దొరుకుతుందన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు



ఉపయోగపడే గురుకుల పాఠశాల, ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని, మంత్రి హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ఫ్యాక్టరీని ఎందుకు ప్రోత్సహిస్తున్నాడో అర్థం కావడం లేదన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ భేషజాలకు వెళ్లకుండా ప్రజాభిప్రాయాన్ని సేకరించి ప్రాంత వాసులకు న్యాయం చేయాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, మేరుగు మురళిగౌడ్, సంఘనబట్ల దినేష్, కొంగల జగదీశ్వర్‌రెడ్డి, మద్దెల రవీంధర్, స్థానిక సర్పంచ్ బొప్పు తిరుపతి, గోపతి నరేష్, ప్రజలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగహనతోనే నేరాల నియంత్రణ

**- నిజామాబాద్‌లో పోలీస్ మీ కోసం కార్యక్రమం**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న స్థానికులు - చందుర్తి సీఐ కిరణ్‌కుమార్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** చట్టాల పై ప్రతి ఒక్కరూ అవగహన పెంపొందించుకున్నప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ సూచించారు. శనివారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో రాత్రి పోలీస్ మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ చిన్న చిన్న తగాదలతో క్షాణికావేశంలో తప్పులు చేసి జైలుపాలకావద్దన్నారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కార మార్గం ఉంటుందని, దానికి రాజీమార్గంతో ఇరువ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలుంటే నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. శాంతి భద్రతల కాపాడడంలో ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకరించాలన్నారు. యువత సన్మార్గంలో పయనించేందుకు తల్లిదండ్రులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.




గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలన్నారు. అదేవిధంగా దుకాణ సముదాయలకు సైతం సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, ఎస్ఐ రమాకాంత్, బీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో మావోయిస్టు లేఖల కలకలం

**- బీర్‌పూర్ మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులతో సహా 30 మంది ఇంటికి పోస్టు ద్వారా లేఖలు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని 30 మంది ప్రజాప్రతినిధులతో పాటు వ్యాపారులకు శుక్రవారం పోస్టు ద్వారా గోదావరి బెల్టు ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి మల్లికార్జున్ పేరుమీద లేఖలు వచ్చాయి. భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్, లెనినిస్టు (సిపిఐ) మావోయిస్టు మల్యాల ఏరియా కమిటీ అనే లెటర్ ప్యాడ్ మీద గోదావరి బెల్టు ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి మల్లికార్జున్ పేరుమీద బీర్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన, వివిధ పార్టీ నాయకులతో పాటు సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, వ్యాపారులకు, గ్రామాలలో భూమి కబ్జాచేసిన భూకబ్జాదారులకు తదితరులైన 30 మందికి పోస్టు ద్వారా ఇంటికి లేఖలు అందాయి. ఆ లేఖలలో అధికార పార్టీకి చెందిన నేతలు ప్రభుత్వ అండదండాలతో అటవి భూములు కబ్జాచేసి అమ్ముకుంటున్నారు. వారందరూ పద్దతి మార్చుకోవాలని, మీరు చేసిన తప్పులు ఒప్పుకొని, మీ అవినీతి అక్రమాలు ఆపాలని, ఆపకపోతే మేము వచ్చి ప్రజాకోర్టులో శిక్షిస్తామని లేఖలో పేర్కొన్నారు. మండలంలో 30 మందికి లేఖలు రావడంతో భయబ్రాంతులకు గురై ఆందోళన చెందుతున్నారు. ఆ లేఖలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## త్వరితగతిన ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, సిఎంఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇళ్ల స్థలాల వివరాలు అప్లోడింగ్, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, ఆయిల్ పామ్ సాగు, ఎరువుల పర్యవేక్షణ వ్యవస్థపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి, సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్.శాంత కుమారి మాట్లాడుతూ కంటి వెలుగు, ఆరోగ్య మహిళా శిబిరాలను కలెక్టర్‌లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్ధతు ధరపై ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పించాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలీవరిపై జిల్లాల వారీగా వారీగా సిఎస్ రివ్యూ నిర్వహించారు. అధికంగా పెండింగ్ ఉన్న జిల్లాలు 10 రోజులో, మిగిలిన జిల్లాలు 3 రోజులలో సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని సిఎస్ తెలిపారు. జీవో 58 కింద పట్టాల పంపిణీ కార్యక్రమం 3 రోజులలో పూర్తి కావాలని, జీవో 59 కింద 10వేల 750 మంది దరఖాస్తులు 3లక్షల లోపు రుసు చెల్లించాల్సి ఉందని, వచ్చే వారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫస్ట్ ఇన్‌స్టాల్మెంట్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవో 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వచ్చే వారం నాటికి పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సిఎస్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పకడ్బందీగా జరగాలని, 4వేల ప్రిస్క్రిప్షన్ కళాద్దాల పంపిణీ ఎప్పటికప్పుడు జరిగే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, దీనిలో రిఫరల్ కేసులపై అధిక శ్రద్ధ వహించాలని, ఆశా కార్యకర్కతలు, అంగన్‌వాడీల ద్వారా ఆరోగ్య కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, డిఆర్‌డిఓ శ్రీధర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డిసిహెచ్ఓ డాక్టర్ శ్రీధర్, డిసిఓ మైకేల్ బోస్, వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్‌లు, సంబంధిత అధికారులున్నారు.



# బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు

- తహశీల్దార్ బండి రాజేశ్వరి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి రాజేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో తహశీల్దార్ బండి రాజేశ్వరి అధ్యక్షతన, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మాట్లాడుతూ.... నిరక్షరాస్యత ఆర్థిక అసమానతల వల్ల ఎర్లీ మ్యారేజ్ గ్రామాలలో జరుపుతున్నారని తెలిపారు. బాల్య వివాహాలపై నామమాత్రపు అవగాహన సమావేశాలు కాకుండా అన్ని గ్రామాలలో సర్పంచ్, ఎంపిటిసి, ప్రజా ప్రతినిధులు, గ్రామాధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. అమ్మాయి అయితే 18 సంవత్సరాలు అబ్బాయి అయితే 21 సంవత్సరం నుండి ఉండాలని అన్నారు. అంతకంటే ముందు పెళ్లి చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష తప్పదు అన్నారు. ఎర్లీ మ్యారేజ్ చేయడం వలన సైంటిఫిక్‌గా అనర్థాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కల్పన, ఎంఈవో విడపు శ్రీనివాస్, ఎంపివో సతీష్ రావు, డిసిపిఒ శాంత కుమారి, డిపిఒ తిరుపతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఏ. పద్మ, శిరీష, ఏఎస్ఐ రఘుపతి రెడ్డి, ఏపిఎం శ్రీనివాస్, వావిలాల మెడికల్ ఆఫీసర్ సనా జవేరియా తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోని ముఖ్యమంత్రి కేసీఆర్

- షరతులు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలి

- బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఘోరంగా విఫలం అయ్యారని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి మండిపడ్డారు. తమను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ పదిహేను రోజులుగా పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి, మద్దతు ప్రకటించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమను క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెపై ఇప్పటికీ ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. గుజ్జులను కలవడానికి వచ్చిన రైతుల తరుపున జెసితో ఫోన్లో మాట్లాడారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణను కోరారు. ఆయన వెంట బిజెపి అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి పిన్నింటి రాజు, మండల అధ్యక్షులు పర్శ సమ్మయ్య, అధికార ప్రతినిధి అక్కపల్లి క్రాంతి, మైనారిటీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఫహీం, నాయకులు పెండ్యాల కుమార్, స్వతంత్ర కుమార్, పుట్ట రవి, ముస్త్యాల సంతోష్, పల్లె సదానందం, రమేష్, మల్ రెడ్డి తదితరులున్నారు.

# కేశవపట్నం గ్రామ వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



**శంకరపట్నం, ప్రభాత వార్త:** కాకతీయుల కాలంలో వెలసిన పురాతన దేవాలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తానని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హామీ ఇచ్చారు. శనివారం ఎమ్మెల్యే శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం కమిటీ సభ్యులు ముందుకు వచ్చి పునర్నిర్మాణానికి నడుం బిగించడం అభినందనీయం అన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే హైదరాబాద్ ఎండోమెంట్ విభాగం కమీషనర్ అనిల్ కుమార్ కు ఫోన్ చేసి త్వరితగతంగా సిజిఎఫ్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోటి రమేష్, ఎంపిటిసి బొజ్జ కవిత, ఉప సర్పంచ్ హనుమంతు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు గుర్రం రామస్వామి, అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోప్య శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఉమ్మెంతల సతీష్ రెడ్డి, బండారి తిరుపతి, బొజ్జ కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ గర్జన డిక్లరేషన్ సభను జయప్రదం చేయాలి

- పిసిసి మెంబర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఈనెల 8న హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ గర్జన డిక్లరేషన్ సభకు ప్రియాంక గాంధీ విచ్చేస్తున్నారని నియోజకవర్గంలోని యువత కాంగ్రెస్ శ్రేణులు, సానుభూతి పరులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిసిసి మెంబర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... నీళ్ళు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ వాటిని విస్మరించాలని ఆయన దుయ్యబట్టారు. 1969 లో మర్రి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో తొలి విడత తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. మళ్ళీ చేస్తా తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొన్నారని గుర్తు చేశారు. పార్లమెంట్లో బిల్లు పెట్టి పాస్ చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ఇచ్చిందని ఆయన తెలిపారు. కానీ కేసీఆర్ తన వల్లే వచ్చిందని ప్రగల్భాలు పలుకుతున్నారని ఆయన విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్ల ఒక వైపు యువత ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కు చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన విమర్శించారు. పేపర్ లీకేజీ వలన యువత వయస్సు అయిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు కాకుండా, రాష్ట్రంలోని యువతకు అన్ని రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు సదానందం, పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు మంద అశోక్ గౌడ్, నాయకులు కనుమల్ల రామకృష్ణ, చిట్యాల శంకర్, సుంకరి రమేష్, ఎండి. సలీం, పింగిళి రాకేష్, ఎగ్గని శ్రీనివాస్, కొలిపాక శంకర్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 15 నుండి సిఎం కప్ ఆటల పోటీలకు ఆహ్వానం

**మల్యాల, ప్రభాత వార్త:** ఈనెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు సిఎం కప్ ఆటల పోటీలను నిర్వహించేందుకు ఆసక్తి గల క్రీడాకారులు తమ పేరు నమోదు చేసుకోవాలని మల్యాల ఎంపిడివో వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుండి 60 సంవత్సరాల లోపు వయసు గలవారు కబడ్డీ, కోకో, వాలీబాల్, 100, 400 మీటర్ల రన్నింగ్ పోటీలతో పాటు స్విమ్మింగ్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, లాంగ్ జంప్ వంటి క్రీడలలో ప్రావీణ్యం కలవారు తమ పేరును ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సంప్రదించి నమోదు చేసుకోవాలని అన్నారు. ఇట్టి పోటీలను మండల స్థాయిలో నిర్వహించి, గెలుపొందిన వారిని జిల్లా కేంద్రానికి పంపించబడుతుందని ఆయన వివరించారు.

# నేరాలు-దారుణాలు

## ఆత్మహత్యకు యత్నించిన యువతి మృతి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండలంలోని పోలంపల్లికి చెందిన రెడ్డి రజిత (19) ఏప్రిల్ 25న ఇంటి వద్ద క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతి చెందింది. తన కూతురు ఆత్మహత్యకు పల్లె వెంకటేష్, పల్లె రాములు, పల్లె సరవ్వ, గుండె కళ్యాణి అలియాస్ రమ్య, గుండె రాజు కారణమని రజిత తల్లి అహల్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ పోలీసులు తెలిపారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలి

- స్పార్కల్ 2023 ముగింపు వేడుకలు - మండల తహశీల్దార్ బండి రాజేశ్వరి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరి అన్నారు. శనివారం పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో స్పార్కల్ 2023 ముగింపు వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో గత నెల 22న ప్రారంభమై 15 రోజులు విజయవంతంగా పూర్తి చేసి ఆర్ట్స్, వెస్టర్న్ డాన్స్, బ్రెయిన్ మైండ్ తదితర క్లాసులపై సమ్మర్ ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ క్యాంపుకు జమ్మికుంట, పెద్దపల్లి, మంథని, రుక్మాపూర్, మానకొండూరు, అల్గునూర్ సాంఘిక సంక్షేమ విద్యార్థులు, మర్రిమడ్ల, ఎల్లారెడ్డి పేట నుండి గిరిజన సంక్షేమ విద్యార్థులు దాదాపు 185 మంది హాజరయ్యారు. ఈ క్యాంపులో విద్యార్థులు వేసిన డ్రాయింగ్, డాన్స్, బ్రెయిన్ మైండ్‌లో కళ్ళకు కట్టు కట్టుకుని డ్రాయింగ్ కలర్ నింపటం, మనం వేసుకున్న డ్రెస్ కలర్ చెప్పడం అందరిని అబ్బురపరిచింది. ఈ క్యాంపు ముఖ్య అతిథి జమ్మికుంట తహశీల్దార్ పూర్వ సాంఘిక సంక్షేమ విద్యార్థిని రాజేశ్వరి విచ్చేసి, విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమారస్వామి, పిపిఎల్ నాయకులు గడప రాజు, అంబాల ప్రభు, స్కూల్ కమిటి సభ్యులు లావణ్య, సుధాకర్, రజినికర్, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ కాంపిటేషన్ పై మండల స్థాయి సమీక్ష సమావేశం

- సిఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేయాలి - జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

**జమ్మికుంట, ప్రభాత వార్త** ఈనెల 15, 16, 17 తేదిలలో జరిగే సిఎం కప్ ఆటల పోటీలు స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో, గ్రామీణ ప్రాంత యువతి, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మండల తహశీల్దార్ బండి రాజేశ్వరి అన్నారు. శనివారం సిఎం కప్ కాంపిటేషన్ పై మండల స్థాయి సమీక్ష సమావేశం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడివో కల్పన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో ఉన్న ఆసక్తిగల 15 నుంచి 18 సంవత్సరాల వయసు గల యువతి, యువకులు గ్రామీణ ప్రాంత క్రీడలలో పాల్గొనేందుకు, ఈనెల 14వ తేది మధ్యాహ్నం వరకు స్థానిక ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డులో ఉన్న పుట్టిన తేది ఆధారంగా ఎంపిక నిర్వహించబడునని తెలిపారు. ఐదు రకాల క్రీడలు నిర్వహించబడునని అథ్లెటిక్స్ యువతి, యువకులకు ఫుట్‌బాల్ యువకులకు మాత్రమే కబడ్డీ యువతి, యువకులకు కోకో యువతి, యువకులకు వాలీబాల్ యువతి, యువకులకు నిర్వహించబడునని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ క్రీడలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన టీం కు బహుమతులు అందజేయబడునని అన్నారు. మండల స్థాయిలో ఒక బెస్ట్ టీం ను ఎంపిక చేసి జిల్లా స్థాయి క్రీడలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.



# పర్మీషన్ ఒకటి.. నడిపేది మరోకటి

**-కోఎడ్యుకేషన్‌కు బదులు బాలికల జూనియర్ కళాశాల అంటూ ప్రచారం**
**-అడ్మిషన్‌ల కోసం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల తాండ్లాట**

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆనుకోని ఉన్న ఒక కళాశాలకు పర్మీషన్ ఒకటి ఉంటే కళాశాల నడపడం మరో తీరుగా ఉంది. అట్టి కళాశాలకు బాలుర, బాలికల (కోఎడ్యుకేషన్) కళాశాల పర్మీషన్ ఉండగా కేవలం ఉమెన్స్ కళాశాల అంటూ ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎస్సెస్సీ ఎగ్జామ్ సెంటర్‌ల వద్ద సైతం తమది ఏకైక మహిళా జూనియర్ కళాశాల అంటూ బ్యానర్‌లు కట్టుకోవడం విమర్శలకు తావిస్తుంది. ఈ కళాశాలలో కేవలం నైపుణ్యం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక క్లాస్ తీసుకోవడం చేస్తూ తమ కళాశాలల విద్యార్థులు ర్యాంక్‌లు సాధించారంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలంటే కళాశాల నిర్మాణమే కాకుండా విద్యార్థుల మైదానం కోసం మున్సిపాలిటీ పరిధిలో ఒక్కడైన 5కిలోమీటర్లలోపు ఒక ఎకరం భూమి, ఫైర్, సౌండ్‌నెస్, పొల్యూషన్ వంటి వాటిని కలిగి ఉండాలి. కానీ ఈ కళాశాల ప్రభుత్వం నుండి పాటించాల్సిన ఎలాంటి రూల్స్ పాటించకుండా కొనసాగుతుంది. ఈ కళాశాల మూడో అంతస్తులో ఉండడం, లిఫ్ట్ లేకపోవడం, పార్కింగ్ సరిగా లేకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాది బస్సులు నడిచే టీఎస్ఆర్టీసీ బస్టాండ్ పక్కనే ఈ కళాశాల ఉండడంతో బస్సుల హారన్ సౌండ్‌లతో విద్యార్థులు విసిగెత్తిపోతున్నారు. అట్టి కళాశాలలో ఒక్క ఫైర్ తప్పా కనీస వసతులు లేకుండా నడుపుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. అట్టి కళాశాల కోఎడ్యుకేషన్ అయినప్పటికీ సుమారుగా 3వందలకు మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో కేవలం బాలికలే కొనసాగుతున్నారని సమాచారం. ఏది ఏమైనప్పటికీ అధికారులు కళాశాల నిర్వాహకుల కోసం కొమ్ము కాయకుండా కళాశాలలో కనీస వసతులు కల్పిస్తూ బాలురు, బాలికలను (కోఎడ్యుకేషన్) కొనసాగించేటట్లు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరు తున్నారు.



**ప్రైవేట్ కళాశాల కోసం ప్రభుత్వ ఉపాధ్యాయుల తాండ్లాట..?**

మండలంలోని ఒ మేజర్ గ్రామ పంచాయి తీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఓ మహిళ సైతం ప్రైవేట్ కళాశాల కోసం ప్రచారాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. తాను పని చేస్తున్న పాఠశాల నుండి సుమారు 10నుండి 20మంది విద్యార్థులు ఆ కళాశాలలోనే ఇంటర్ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. శ్రీవేంకటే శ్వరస్వామి ఆలయం ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు సైతం ఈ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థినీలను చేర్పించేందుకు సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉన్న వారు ప్రైవేట్ కళాశాలలో జాయిన్ కావాలని ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అట్టి గర్ల్స్ కళాశాలలో జాయిన్ అయితే ఫీజుల్లో రాయితీ ఇస్తామంటూ అడ్మిషన్లు చేస్తున్నట్లు ప్రచారాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

**కోరుట్లలో ప్రైవేట్ కళాశాలలకు బాలికల కళాశాలగా పర్మిషన్ లేదు : డీఐఈఓ బి.నారాయణ**

కోరుట్లలో ఒక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఒకటే ఉందని, పట్టణంలోని ఏ ప్రైవేట్ కళాశాలకు బాలికల కళాశాల అంటూ పర్మిషన్ లేదన్నారు. ఎవరైన ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు తమది బాలికల జూనియర్ కళాశాల అంటూ ప్రచారాలు చేసుకోవడం, కేవలం బాలికలనే అడ్మిషన్‌లు తీసుకోవడం సరికాదన్నారు. పట్టణంలోని ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు బాలురు, బాలికల పర్మిషన్‌లు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



**ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ కళాశాలలను ప్రోత్సహించవద్దు : ఎంఈఓ గంగుల నరేశం**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రైవేట్ కళాశాలలో అడ్మిషన్‌లు పొందాలని ప్రోత్సహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ గంగుల నరేశం అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులంతా పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలల్లోనే అడ్మిషన్‌లు పొందే విధంగా చూడాలన్నారు.

# కోరుట్ల వార్త

## పట్టణ సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం ఆవిర్భావం

కోరుట్ల, ప్రభాతవార్త



గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురవుతతున్న పలు ప్రజా సమస్యలు, అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఉద్యమించేందుకు పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్‌లో చెన్న విశ్వనాథం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కలిగిన పట్టణంలో ఇండ్ల స్థలాలు కావాలని ఉద్యమిస్తున్న నిరుపేదలను విస్మరించడం సరికాదన్నారు. గడి బురుజు గ్రామకంఠ స్థలంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా వాటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. రెవెన్యూ డివిజన్‌లో అన్ని ప్రభుత్వ సంస్థల డివిజన్ స్థాయి అధికారులు ఉండాలని, తహశీల్దార్ కార్యాలయం క్యాంపులోకి తీసుకురావాలని, జగ్జీవన్ రామ్ పార్క్ నిర్మాణం పూర్తి చేయకుండా దానిలో క్రీడా ప్రాంగణం బోర్డు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అనంతరం కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్‌గా చెన్న విశ్వనాథం, కోకన్వీనర్‌గా పేట భాస్కర్‌లతోపాటూ 21మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల సబ్ ట్రెజరీ అధికారి లావణ్యకు పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కోరుట్ల శాఖ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ శివానందం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను ట్రెజరీ అధికారికి వివరించి రాష్ట్ర ట్రెజరీ డైరెక్టర్‌కు పరిష్కారం కోసం పంపాలని కోరామన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెన్షనర్స్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రతి నెలా పెన్షనర్స్ నుండి ఆదాయపన్ను పెన్షన్ నుండి మినహాయింపు చేయాలని రాష్ట్ర ట్రెజరీడైరెక్టర్‌ను కోరడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎండి. సైఫొద్దీన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, చిలుక గంగారాం, వివిధ మండల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హమాలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం దూలికట్ట గ్రామంలోని వరికొనుగోలు కేంద్రాలను శనివారం సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్‌లు పరిశీలించి ఎండలు ఎక్కువ ఉండడంల వల్ల హమాలీలకు వడదెబ్బ తగిలి ప్రమాదం ఉన్నందున వైద్యసిబ్బందితో మాట్లాడి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టాబ్లెట్లను అందించారు.

# ఘనంగా శివ కళ్యాణ మహోత్సవం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ శ్రీ సాంబమూర్తి శివ పంచాయతన ఆలయంలో 33వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. అర్చక పూజారి సాంబయ్య కళ్యాణ తంతు జరిపించారు. అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కళ్యాణ మహోత్సవంలో మంగళ హారతులు పాడారు. స్వామివార్లకు ఒడిబియ్యం సారె చీర కట్నకానుకలు సమర్పించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వధువు తరపున, రావి కోటేశ్వర్, వరుని తరపున గుల్బం శ్రీనివాస్ దంపతులు వ్యవహరించారు. పట్టు వస్త్రాలు, పుస్తె, మట్టెలు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి లావణ్య, ఎంపీటీసీ రావి సదా నందం, ఉపసర్పంచ్ ఇల్లందుల రమేష్, నాయకులు అయిత మధుసూదన్, గులబం భూమయ్య, రాధా కిషన్, మునీందర్, రావి రాజేశ్వర్, లింగం, సతీష్, కుమార్, డి రాజయ్య, గ్రామస్తులు, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై మాయావతి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణపై బిఎస్‌పి అధినేత్రి మాయావతి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాదిగ అన్నారు. ఆయన శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గత 29 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్తాన్‌తో పాటుగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా ఉంటూనే చట్టసభల్లో తీర్మానాలు చేస్తున్న ఈ సమయంలో తెలుగు రాష్ట్రాల పర్యాటనలో భాగంగా ఈ నెల 7న హైదరాబాద్‌కు రాబోతున్న బిఎస్పీ అధినేత్రి మాయావతి.జనాభా ఎంతో వారికంత భాగస్వామ్యం అని సామాజిక న్యాయానికి కట్టుబడిన పెద్దలు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) వ్యవస్థాపకులు శ్రీ కాన్షీరాం ఆశయాలనికి అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బిఎస్పీ నిర్ణయం ఎంటో తెలుగు రాష్ట్రాల మాదిగ, మాదిగ ఉపకులాలకు స్పష్టం చేయాలని గుర్తు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజయ్, సందీప్, సాగర్, తదితరులు ఉన్నారు.

# జగిత్యాల వార్త

## సంజయ్ కేసులో కోర్టు సీరియస్

### వైఎస్సార్టీపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే తనయుడు సంజయ్‌రావు కేసులో అధికారుల గైర్హాజరుపై న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి సీరియస్ అయినట్లు వైఎస్సార్టీపి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెదల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పంపిణీలో కోరుట్ల ఎమ్మెల్యే,తనయుడు కల్వకుంట్ల సంజయ్‌రావు పాల్గొని పంపిణీ చేయడాన్ని వైఎస్సార్టీపీ పార్టీ పక్షాన అభ్యంతరం వ్యక్తం చేశామని సత్యనారాయణ పేర్కొన్నారు. ఇక్కడికే ఆగిపోక స్థానిక ఎమ్మార్వోలకు,ఆర్డీవోలకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం రాలేదన్నారు.ఈ నేపథ్యంలో మార్చి 20న కార్యదర్శి,న్యాయసేవాధికార సంస్థలో కేసు నమోదు చేశామని సత్యనారాయణ పేర్కొన్నారు.తదుపరి ముదువర్యాయాలు కోర్టుకు అధికారులు గైర్హాజరు కావడంతో శనివారం న్యాయమూర్తి ప్రసాద్ సీరియస్ అయినట్లు కలెక్టర్‌కు నోటీసులు పంపనున్నట్లు వైఎస్సార్టీపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ పేర్కొన్నారు.

## తదుపరి సమావేశంలో సమస్యల పరిష్కారానికి కృషి

### - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



త్వరలో జరుగనున్న జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందం 10వ సమావేశంలో గత వేతన ఒప్పందంలో మాదిరిగా మెడికల్ స్కీం, పెన్షన్, క్యాడర్ స్కీం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై చర్చించి పరిష్కారానికి బిఎంఎస్ కృషి చేస్తుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 11వ వేతన కమిటీలో 19శాతం మినిమం గ్యారెంటెడ్ బెన్ ఫిట్ మెరుగైన వేతన ఒప్పందం సాధించడం చారిత్రాత్మకమని అన్నారు. ఇందుకు బిఎంఎస్ అవిశ్రాంతమైన కృషి ఫలితమేనని చెప్పారు. కార్మికుల హక్కుల సాధనలో బిఎంఎస్ ముందుంటుందని తెలిపారు. అనంతరం యూనియన్‌లో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, మాదాసు రవీందర్, బోడకుంట రాజేశం, పోతరాజు భాస్కర్, ఆరెల్లి వెంకట రాజం, బైర శ్రీనివాస్, జి.నరసింహులు, గుగులోతు రంజిత్ కుమార్ తదితరులున్నారు.

## రైతులకు టార్పాలిన్ కవర్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు తడిసిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలోని చందపల్లి గ్రామ చిన్న, సన్నకారు రైతులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ పెద్దపల్లి సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, ఈసి మెంబర్స్ రాంచంద్రారెడ్డి, డివిఎస్ మూర్తి ఉన్నారు.

## ఫిర్యాదులకై వెబ్ పోర్టల్ వినియోగించుకోవాలి

### జగిత్యాల పట్టణ ఆర్డీవో మాధురి

జగిత్యాల,ప్రభాతవార్త :

పిల్లల నుంచి నిరాదరణకు గురైన వయో వృద్ధులు తమ సమస్యల సత్వర పరిష్కారం కోసం వయోవృద్ధుల సంక్షేమ శాఖ వెబ్ పోర్టల్‌ను వినియోగించు కోవాలని జగిత్యాల ఆర్డీవో ఆర్‌డి.మాధురి అన్నారు.శనివారం వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ సూచనల మేరకు వయో వృద్ధుల పోషణ,సంరక్షణపై ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ను ఆర్డీవో లాంఛనంగా ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిరాదరణకు గురి అయిన తల్లిదండ్రులు లేదా వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చూసుకోని పిల్లలపై ఆన్లైన్‌లో సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కెసెన్ మెనిటరింగ్ సిస్టం వెబ్



పోర్టల్ లో ఫిర్యాదు చేయవచ్చని,మీసేవా కేంద్రాల ద్వారా సైతం వీలుందన్నారు.జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వ ర్యంలో కమిటీ ప్రతినిధులు కనికరం లేని కొడుకులను కౌన్సిలింగ్ చేస్తూ పరిష్కారం చేయడం ఆదర్శనీయమని అభినం దించారు. హరి అశోక్‌కుమార్ మాట్లా డుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ట్రిబ్యు నల్ అధి కారులైన జగిత్యాల ఆర్డీవో మాధురి, కోరుట్ల ఆర్డీవో వినోద్ కుమార్‌లు వయో వృద్ధుల కేసులు సత్వరం పరిష్క రిస్తూ రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలిపా రన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో రాజ్ మనోహర్‌రెడ్డి, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఫీల్డ్ ఆఫీసర్లు తిరుపతి, కొండయ్య, సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుమాల రాజ్‌కుమార్‌కు దళితరత్న అవార్డు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమా ర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి అదే విధంగా 125 అడుగుల విగ్ర హం ఆవిష్కరణ, బాబు జగ్జీవన్ రామ్ గార్ల జయంతి సందర్భంగా దళితుల బహుజనులు హక్కులు,అభివృద్ధి,అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేసిన వారికి అవార్డులు అందజేయగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా దుమాల రాజ్‌కుమార్‌కు అందజేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభి నందించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణకు ఢిల్లీ స్థాయిలో ఉద్యమం చేయడం, దళితుల, బహుజనులు, హక్కులకు, సమస్యలకు, ఎస్సీ ఎస్టీ కేసుల్లో అండగా నిలబడటం,అంబేద్కర్ ఆశయాల కొరకు పాటిపడినందుకు రాష్ట్ర ఉత్సవ కమిటీ అవార్డు అందించారని,వారికి ధైబీమ్‌లు,అవార్డు నాపై మరింత భాధ్యత పెంచిందన్నారు.కార్యక్రమంలో దూమాల గంగాధర్,దుమాల రాజాం,కౌన్సిలర్ నవీన్,గుమ్ముల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్

### - ఘనంగా ఈద్ మిలాప్ వేడుక

పెద్దపల్లి, ప్రభాతవార్త.




సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్ అని అబ్దుల్ బాసిత్ అన్నారు. మానవ జీవన పరమార్థం, సర్వ మానవ సోదర్భావం, సౌభ్రాతృత్వం, రంజాన్ నెలలో ఉపవాసాలు తదితర విషయాలపై జమాతే ఇ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో స్థానిక ఫారాన్ మోడల్ స్కూల్ ఆవరణలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం కుల మతాలకు అతీతంగా మానవులు అంతా సమానమేనని, అందరూ కరుణ, దయాగుణ ం, క్షమాగుణంతో మెలగాలని పవిత్ర ఖురాన్ గ్రంథం బోధిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు కొత్త స్నేహితులను ఏర్పరుచుకోవడానికి ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. కార్యక్రమంలో జమాత్ ఇ ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, శానవాజ్, మీర్జా అహ్మద్ బేగ్, రమణ రావు, కావేరి రాజగోపాల్, మూర్తి, మతిన్,ఖలీల్ తదితరులున్నారు.

## కెటిఆర్ సభను విజయవంతం చేయండి

### - రామగుండం ప్రాంత అభివృద్ధికి సహకరించండి
### - ప్రజలకు ఆ నలుగురు ఆశావాహుల పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గం గోదావరిఖని పట్టణానికి వస్తున్న రాష్ట్ర మంత్రి కెటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ నలుగురు ఆశావాహులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆ నలుగురు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, రామగుండం మున్సిపల్ మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి గోదావరిఖనిలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు తాజాగా మారుతున్న రాజకీయ పరిణామాలను చర్చించారు. కెటిఆర్ సభను విజయవంతం చేయాలని వారు నిర్ణయానికి వచ్చారు. ఈ నెల 8వ తేదీన తెలంగాణ అభివృద్ధి ప్రధాత కెటిఆర్ సభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, ఆశావాహులు కెసిఆర్ సభను విజయవంతం చేయాలని రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు వారు పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి ప్రధాన కెటిఆర్ 8వ తేదీన వస్తున్న సందర్భంగా గోదావరిఖనిలో జరిగే బహిరంగ సభకు ఎమ్మెల్యే నుంచి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులమైన తమకు ఎలాంటి ఆవాహానం అందలేదని, అయినప్పటికీ సభను జయప్రదం చేయడం కోసం రామగుండం కార్పొరేషన్‌లోని 50 డివిజన్‌లు, రామగుండంలోని రెండు మండలాల ప్రజలను భారీఎత్తున తరలించడం కోసం తీర్మాణం చేసినట్లు తెలిపారు. మంత్రి కెటిఆర్ సభను రామగుండం కార్మికులు, మహిళలు, యువకులు, కర్షకులు, సబ్బండ వర్గాలు భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంస్థ డైరెక్టర్ పా ఎన్.బలరాం నాయక్‌ను బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇన్‌ఛార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఎం ఎస్ ప్రతినిధులు సింగరేణి పెన్షనర్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి మంద రమాకాంత్, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్ కుమార్‌లు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. సమస్యల పరిష్కారానికి డైరెక్టర్ పా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

మెటుపల్లి వార్త

# లండన్‌లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వేడుకలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

లండన్ నగరంలోని హౌన్స్లో ప్రాంతంలో ఎన్నారై బిఆర్ఎస్ యూకె ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 22వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, విశిష్ట అతిథిగా ఎఫ్డిసి చైర్మెన్ అనిల్ కుర్మాచలం పాల్గొనగా ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి దేశ్ కినేత కెసిఆర్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఖండాంతరాల్లో ఉంటూ నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం ఎన్నారైలంతా క్రియాశీలకంగా పనిచేశారని, వారి కృషిని బాధ్యతను అభినందించారు. ఇక్కడ వాతావరణం సైతం లెక్క చేయకుండా ఎన్నో కార్యక్రమాలు నిర్వ హించి క్షేత్రస్థాయిలో నాయకులకు, ఉద్య మకారులకు స్ఫూర్తి నిచ్చారని ప్రశంసించారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ఎన్నారై ఆడబిడ్డలు మన బతు కమ్మను బోనాలను సైతం మరువకుండా మన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేస్తున్నారాని అభినందించారు. ఉద్యమ సమయం నుండి కెసిఆర్ వెంటే ఉన్నానని ఎన్ని కష్టాలు వచ్చినా కెసిఆర్ ఎత్తిన జెండా కింద పెట్టకుండా తెలంగాణ కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారాని తెలిపారు. నేడు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలో మొదటి స్థానంలో ఉందని అటు అభివృద్ధి ఇటు సంక్షేమం ఏడైనా తెలంగాణ మోడల్ దేశానికి దిక్సూచిగా మారిందని కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారాని ఉదాహరణకు మేము ఊరిలో వెళ్ళినప్పుడు కళ్యాణలక్ష్మి చెక్కులు ఇస్తున్నప్పుడు ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషం వేస్తుందని, కెసిఆర్ మాకు పెద్దదిక్కు లెక్క ఒక మేనమామ లెక్క నా పెళ్ళి చేసిండని చెపుతుంటారాని తెలి పారు. ఇలా ప్రతి పథకం కెసిఆర్ ఎంతో బాధ్య తతో ప్రవేశపెట్టారాని, ఇలాంటి ప్రభుత్వంను పార్టీని మనమంతా కాపాడుకోవాలని కెసిఆర్‌కి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే విద్యా సాగర్‌రావు, ఎఫ్డిసి చైర్మెన్ అనిల్ కుర్మాచలంలను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యుకె అధ్యక్షుడు అశోక్‌గౌడ్ దూసరి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కుడుముల, సభ్యులు సిక్క చంద్రశేఖర్‌గౌడ్, నవీన్‌రెడ్డి, హరిగౌడ్ నవాపేట్, మల్లారెడ్డి, సత్యపాల్ పింగళి, ప్రశాంత్ మామిడాల, నవీన్ భువనగిరి, మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో కొనసాగుతున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె శనివారంతో 9వ రోజుకు చేరుకోగా సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలపై వాళ్ళకి జరిగే అన్యాయాలపై పలు అంశాలపై మాట్లాడుతూ కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండ దండలుంటాయని తెలిపారు. కార్యదర్శులకు కోవిడ్ సమయంలో చేసిన సేవలకు జాతీయ అవార్డులు తెచ్చిపెట్టిన కానీ కార్యదర్శులను రాష్ట్రప్రభుత్వం ఇలా దిక్కు తోచని పరిస్థితిలోకి తేవడం దౌర్భాగ్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సేవలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సద్వినియోగం చేసుకుంటుదన్నారు. కార్యదర్శుల సేవలు గ్రామాలభివృద్ధికి నిదర్శనంగా ప్రతిరూపంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్ల రాజగౌడ్, షేక్ ఫిర్రోస్, మహ్మద్ ఆమన్, రాకేష్, రాజు, రహీమోద్దీన్, ఆర్షన్, అజీజ్, పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం భవనానికి రూ.4లక్షల నిధులు మంజూరు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల శాలివాహన(కుమ్మరి)సంఘం నూతన భవనం నిర్మాణానికి రూ.4లక్షల రూపాయలు మంజూరైన ప్రొసిడింగ్ పత్రాన్ని శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు దరిపెల్లి సంపత్‌కు అందజేశారు. గ్రామశాలివాహన భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి సంపత్, కొలిపాక రాయమల్లు, ఆకునూరి సురేష్, అనిల్‌గౌడ్ ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామా నికి చెందిన బందెల రాములు బావ మరిది మొగిలి శుక్రవారం రాత్రి మరణించగా, పార్థివ దేహాన్ని ముత్తా రం మండల కాంగ్రెస్ అధ్య క్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య సందర్శించి, నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మారుపాక మధూకర్, తాండ్ర మల్లేష్, బందెల మల్లయ్య, యూత్ నాయకులు సంగం వంశీ, బోగం విజయ్, కార్యకర్తలున్నారు.

# రైతులతో కలిసి రోడ్డు మీద ధర్నాకు దిగిన జువ్వాడి

**-తూకంలో అవకతవకలు లేకుండా చూడాలి**

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో వడ్లు తూకం వేసే క్రమంలో రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని రైతులతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శనివారం ధర్నా చేశారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ ఇప్పటికే అకాల వర్షాలతో రైతులు నష్టపోయారాంటే రైస్‌మిల్లర్ల తీరుతో రైతులు నిండా మునిగిపోయారాన్నారు. ఒక పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి తడిసిన ధాన్యాంను కూడా కొనుగోలు చేయాలని చెపితే ఇక్కడ మాత్రం అలాంటి పరిస్థితి లేదన్నారు. వడ్లు తూకం వేసే క్రమంలో ఒక బస్తా రూ.40గా 650కిలోలకు బదులుగా రూ.43.650కిలోలు తూకం వేసి రెండు కిలోలు ఎక్కువ తూకం వేయడమే కాకుండా రైస్ మిల్లర్లు 38కిలోలకు డబ్బులు కట్టిస్తామని లేకుంటే మీ ఇష్టం రైతులను బెదిరించడం చాలా బాధాకరమన్నాఉ. బంగారు తెలంగాణ ముఖ్యమంత్రి బంగారు తెలంగాణాలో రైతులు లాభపడింది లేదన్నారు. రైతులు ఆరగాలం కష్టపడి పండించిన పంటను రైస్ మిల్లర్లకు ప్రభుత్వం దోచిపెడుతుందన్నారు. తక్షణమే సిఎం కెసిఆర్ తడిసిన ధాన్యంను అధిక తూకం లేకుండా పంటను కొనుగోలు చేయాలని రైతు మిల్లర్లకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మార్వో రైతులు పండించిన పంటను అధిక తూకం లేకుండా రైస్ మిల్లర్లు ఎలాంటి దోపిడి లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చిన తర్వాత ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో చిట్టాపూర్ గ్రామస్థులు కొత్తపల్లి రాజేందర్‌రెడ్డి, గడ్డం లింగారెడ్డి, తాటిపెల్లి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎంచారాల చిన్నారెడ్డి, యాళ్ళ శేఖర్‌రెడ్డి, ఇట్టెడి రాజశేఖర్, చిట్టమ్మ, ప్రణయ్‌గౌడ్, కంది రవీందర్‌రెడ్డి, అల్లూరి మహేందర్‌రెడ్డి, గూడ శ్రీకాంత్‌రెడ్డి, అల్లూరి సురేందర్‌రెడ్డి, కంబ సురేష్, పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బిఎస్పి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-బహుజన్ సమాజ్‌పార్టీ మండలాధ్యక్షుడు బోడ ప్రశాంత్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :




నేడు హైదరాబాద్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్‌పార్టీ మండలాధ్యక్షుడు బోడ ప్రశాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పి మండలాధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా పూర్తి మద్దతు తెలిపిన బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి.మాయావతి ముఖ్య అతిథిగా ఇట్టి సభలో పాల్గొనబోతున్నారాని ఇట్టి సభను విజయవంతం చేయాలని రాష్ట్రంలో డా.ఆర్ఎస్.ప్రవీణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ బహుజన రాజ్యం కోసం అందరూ ఏకతాటిపై వచ్చి రాజ్యాధికార దిశగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. మల్లాపూర్ మండలంలోని ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీలు సమసమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. గ్రామాల నుంచి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి గుజ్జల ప్రకాష్, నాయకులు కోరుట్ల నరేష్, నేత ఆశోక్, బొబ్బిలి కిషోర్, గోపి, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలి

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముత్తారం ఎంపిడిఒ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ కలికోట శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాకు హమాలీ కార్మికులు సంఘీభావం తెలిపారు. అనంతరం బూడిద గణేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మేడే రోజున పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచుతామని ప్రకటించడం సరైంది కాదని, ఒకవైపు కనీస వేతనాల అమలు కోసం పోరాటం చేస్తుంటే వెయ్యి రూపాయలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. ఇది కంటి తుడుపు చర్యగా అభివర్ణించారు. జీవో 60 ప్రకారం 15600 రూపాయల వేతాన్ని పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జిపి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేసి, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు వెంకటేష్, శేఖర్, సంజీవ్, నరేష్ తదితరులున్నారు.

# నిరుద్యోగ యువ సంఘర్షణ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కొలువులేక నిరుద్యోగ యువత ఉసురు తీసుకుంటున్నారని అన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలిచ్చి, రాష్ట్ర యువతను ముఖ్యమంత్రి కేసీఆర్ మర్చిపో యారని మండిపడ్డారు. ఈ నెల 8వ తేదీన హైదరాబాదులో జరిగే నిరుద్యోగ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షురాలు ప్రియాకం గాంధీ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగుల తరపున కాంగ్రెస్ పార్టీ కొట్లాడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఎలా న్యాయం చేస్తాం అనేది బహిరంగ సభలో వివరిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను సమాధి చేసే వరకు ప్రతిఒక్కరూ పోరాడాలని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అని ఆరోపించారు. పేపర్ లీకేజీలు చేస్తూ నిరుద్యోగ యువతను నిండా ముంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగం, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, రంగు




చంద్రయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, మండల నాయకులు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, ఆరెపల్లి బాలు, మైనార్టీ నాయకులు యండీ సలీం, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఒంటరి మహిళ ఇంటికి ఎసరు...

**- మురికి కాలువ నిర్మాణం కోసం తీసిన కాలువ..**
**- వరద నీరుతో ఇంటి నిర్మాణానికి ఎసరు...**

*సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణం 12వ వార్డు చంద్రంపేటకు చెందిన ఎగోలపు దేవేంద్ర ఒంటరి మహిళ. చిన్న ఇంట్లో ఒక్కతే జీవితం వెళ్లదీస్తోంది. ఆమె ఇంటి పక్కకు మురికి కాలువ నిర్మాణం కోసం స్థానిక కౌన్సిలర్ జేసీబీతో కాలువ తీశాడు. కొత్తగా మురికి కాలువ నిర్మాణం చేపడుతామని రెండు సంవత్సరాలు అవుతున్నా నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాకాలం వార్డులోని వరదంతా ఈమె ఇంటి నుంచే వెళ్తుంది. దీంతో ఇంటి కింద వరద పోటుకు రాళ్లుతేలి ఎప్పుడు కూలుతుందో తెలియదు. ఈ విషయంపై పలుమార్లు కౌన్సిలర్ ఇంటికి వెళ్లి అడిగితే కౌన్సిలర్ తల్లి తనను దూర్భాషలాడడంతో పాటు తన ఇంటికి రావద్దని బెదిరించిందని బాధితురాలు దేవేంద్ర పేర్కొన్నది. మున్సిపల్ అధికారులు స్పందించి తన ఇంటి వద్ద మోరి నిర్మాణం చేపట్టి తనకు న్యాయం చేయాలని దేవేంద్ర కోరుతున్నది.

# అంగన్‌వాడీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి జగన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలతలు ముఖ్య అతిథిలుగా విచ్చేసి, మాట్లాడారు. కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం, గర్భిణీలు,బాలింతలు,తల్లులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 3-5 పిల్లలను ప్రైవేట్ స్కూల్‌కు కాకుండా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు శారీరకంగా,మానసికంగా ఎదుగుతారని అన్నారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, ఐదేళ్ల పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఇనుకొండ విజయలక్ష్మి,బూరుగుపల్లి విజయలక్ష్మి, ఆయాలు సింగం శ్యామల, తాళ్లపల్లి మల్లవ్వ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం శనివారం కమణీయ రమణీయంగా కను ్నల పండువగా సాగింది. ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవంపై పురవీధుల గుండా ఊరేగించారు. తొమ్మిది రోజుల తో పాటు జరిగిన శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని రథోత్సవంపై భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో రథోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు కట్న కానుకలను సమర్పించారు. రథోత్సవంలో ఎంపీపీ వంగ కరుణ సర్పంచ్ అక్కపల్లి స్వరూప రాజనర్సింహారెడ్డిలతో పాటు పలువురు నాయకులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం పురస్కరించుకొని గ్రామంలో జాతర సందడి నెలకొంది. రథోత్సవం తిలకించడానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగపురి శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. రథోత్సవం పురస్కరించుకుని గ్రామంలో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది.

# హనుమాన్ దీక్షాపరుల శోభాయాత్ర

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండల కేంద్రంలో హనుమాన్ దీక్షాపరులు శనివారం శోభాయాత్ర నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో హనుమాన్ స్వాములు పురవీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. శోభాయాత్రలో పలువురు హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిరసన తెలిపిన పంచాయతీ కార్యదర్శులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న శాంతియుత సమ్మె 9వ రోజుకు చేరింది. ఈ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మోకాళ్లపై వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. తమను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసేంతవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవాలకే పరిమితమా

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

*రామగిరి - ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలు చేసి వదిలేస్తే సరిపోతుందా రైతుల అవసరాలు తీరా ్చల్సిన భాధ్యతలు లేవా అని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సెంటనరికాలనిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని తేమ ఉందని చెప్పి ఇన్ని రోజులు కొనుగోల చేయలేదన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఎందుకు కొనుగోలు చేయటం లేదని మళ్లీ వర్షాలు వస్తే రైతుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు రిబ్బన్‌కటింగ్‌కు ఫోటోలు దిగటమే తప్ప రైతుల సమస్యలు పట్టించుకోవటం లేదన్నారు. ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ది ఉంటే వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఇంఛార్జీ మెలుమూరి శ్రీనివాస్, సోషల్‌మీడియా ఇంఛార్జీ తొట్ల రాజు, కుంట చక్రి, జానీబాయి, ఊదరి కొమురయ్య, రేణుకుంట్ల విజయ్, మబ్బు సతీష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా నిజామాబాద్‌లో శోభయాత్ర

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.శనివారం స్వామి ఉత్సవ మూర్తులను పల్లకి సేవాపై ప్రతిష్ఠించి, భక్తుల కొలాటాలు, భజన సంకీర్తనల మధ్య పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. దీంతో స్వామి వారికి భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులైయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, వైస్‌ఎంపీపీ వంగపల్లి సుమలత, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- ఎక్లాస్‌పూర్‌లో రైతుల ఆందోళన**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బస్తాకు రెండుకిలోల చొప్పున కటింగ్ చేయటాన్ని నిరసిస్తూ శనివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ రైతులు ఆందోళన చేశారు. మంథని- కాటారం ప్రధాన రహదారిపైన భైఠాయించిన రైతులు దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. దీనిలో కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెపుతున్న కేంద్రాల్లో కొనుగోలు చేయటం లేదని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు సర్దిచెప్పి ఆందోళనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందంతో పాటు గ్రామ రైతులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వెంట తరలిన బిజెపి నాయకులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్‌లో సైనికులు ప్రయాణించిన హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య ఏర్పడటంతో ప్రమాదానికి గురైన ఘటనలో మృతిచెందిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అమర జవాన్ పబ్బాల అనిల్ భౌతిక కాయానికి నివాళులు అర్పించడానికి హైదరాబాదు నుండి తంగళపల్లి మండలం మీదుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వెళ్తున్న క్రమంలో స్థానిక బిజెపి నాయకులు తంగళపల్లిలో బండి సంజయ్‌ని కలిసి బండి సంజయ్ వెంట అమర జవాన్ అనిల్ భౌతిక కాయానికి నివాళులు అర్పించడానికి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బిజెపి జిల్లా నాయకులు ఆడెపు రవీందర్, రెడ్డవేణి గోపి, లగిశెట్టి శ్రీనివాస్, అన్నల్‌దాస్ వేణు, రాగుల రాజిరెడ్డి, కోల ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**- తడిసిన, మొలకెత్తిన, రంగుమారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి**

**- జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జనసమితి విజ్ఞప్తి**



**బుగ్గారం,ప్రభాతవార్త :** అకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని,తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ జనసమితి పక్షాన శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు విజ్ఞాపన పత్రం అందజేశారు.జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు,కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీ కంతి మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు.అకాల వర్షాలు,వడగళ్ల వానలతో రాష్ట్రవ్యాప్తంగా పండ్ల తోటలు, కూరగాయల తోటలు,సజ్జ,జొన్న,మొక్కజొన్న తోటలు, వరిపొలాలు, నువ్వు పంటలు బాగా నష్టపోయాయని,వీటి వలన రైతులకు తీరని నష్టం జరిగిందని అన్నారు.ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం అందించాలని,తడిసిన,రంగు మారిన,మొలకెత్తిన వరిధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు మొదలు కాలేదని,మొక్కజొన్న మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వ చెప్పినప్పటికీ ఇప్పటి వరకు కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్కా గంగారెడ్డి,జిల్లా కార్యదర్శి చింతకుంట్ల శంకర్, నాయకులు, మాజీ ఎంపిటిసి గూడ రాజారెడ్డి,మెట్‌పల్లి కన్వీనర్ పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్,రైతు నాయకులు రెబ్బటి మల్లయ్యయాదవ్,వన్నెల శశి, తరుణ్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులలో శిక్షల శాతం పెరిగేలా పని చేయాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ - ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా - కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కోర్టులో కేసులలో శిక్షల శాతం పెరిగేలా పనిచేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం కోర్టు డ్యూటీ అధికారులకు నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం,తప్పు చేసిన నిందితులకు శిక్షపడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం,నమ్మకం పెరుగుతుందని అన్నారు.కేసుల్లో శిక్షల అమలు,పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు,కోర్టులో పెండింగ్ కేసులపై,వారెంట్స్,సమన్స్ తదితరన అంశాలను సమీక్షించారు.కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని,ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంత వరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు,పత్రాలు,సాక్షుల వాగ్మూలాలను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీస్ అధికారుల పనితీరులో వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేసుల్లో నిందుతులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని, కోర్టు అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా సాక్షులను , నిందితులను బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు.బాధితులకు,సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని తెలిపారు.కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని,ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని అన్నారు.కోర్టు సమాచారం ప్రొసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని,కేసు ట్రయల్స్ సమయంలో పిపిల యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఐటీకోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,సరిలాల్,సిఎమ్ఎస్ ఎస్ఐ రాజునాయక్,జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటి అధికారులు పాల్గొన్నారు.

# ఏడాది గడిచినా ధరణీ భూసమస్య పరిష్కారానికి మార్గమేది..?

**కలెక్టర్ లాగిన్ ధరఖాస్తుకు ఏడాదైనా మోక్షమేది ?**


**సీసీఎల్ఏ అప్రూవల్‌కు మరో ఏడాది పట్టొచ్చా ?**

**చిగురుమామిడి మండలంలో వందలాది ధరఖాస్తులు పెండింగ్**




| | | | |
|---|---|---|---|
| Transaction Id : | 053683000012285 | Transaction Date : | 30-04-2022 12:44 |
| Dharani Ref No : | 2200001434 | Login Id : | USDP-KRVO-OPERATOR-2 |
| Aadhaar Number : | XXXXXXXX5397 | | |
| User Charges : | 45.0 | Amount in Words : | Forty Five Only |

The Transaction Id Should be Kept For Further Correspondence.




**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని రైతులు వివిధ భూసమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి సైట్‌లో కలెక్టర్ గారి లాగిన్‌లో 1100 రూపాయలు చెల్లించి ధరఖాస్తు చేసి ఏడాది గడిచినప్పటికి ఎటువంటి సమాధానం కానీ సమాచారం కానీ సదరు బాధితుడికి రాకపోవడం బాధాకరం. మండలంలోని వందలాది మంది బాధితులు వివిధ భూసమస్యలను కలెక్టర్ లాగిన్‌కు ధరఖాస్తు చేసి పరిష్కారం చూడాలంటే కేవలం ధరణి పోర్టల్‌లో మాత్రమే చూడాలి. ఇందుకు ఉదాహరణగా ఓ గ్రామానికి చెందిన రైతు ఏప్రిల్ 2022లో తన భూమి మిస్సింగ్ అయిందంటూ, మిస్సింగ్ ఎక్స్‌టెంట్ ఆప్షన్‌లో ధరఖాస్తు చేసుకున్నాడు. తర్వాత ఎన్నో రకాల ఆధారాలు శాఖాపరంగా అడిగారు. బాధితుడు వాటికి సంబంధించిన డాక్యుమెంట్స్ సబ్మిట్ చేస్తూ వచ్చాడు. ఎట్టకేలకు ఏడాది తర్వాత కలెక్టర్ అప్రూవల్ అయింది. ఇప్పుడు తాజాగా సదరు బాధితుడి ఫైల్ సీసీఎల్ఏ (ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కమీషనర్ హైదరాబాద్)కు వెళ్ళింది. అక్కడ ఎన్ని నెలలకు పూర్తి అవుతుందో కనీసం చెప్పేవారు కూడా లేరు. సీసీఎల్ఏలో కూడా వందలాది ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇలా ధరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వలన బాధితుడికి సంబంధించిన పాస్‌బుక్‌లోని ఇతర భూవివరాలు కూడా బ్లాక్ అవుతుండటంతో క్రయ విక్రయాలు కూడా ఆగిపోతున్నాయి. ఇలా సంవత్సరాలకు సంవత్సరాలు భూసమస్యలు పరిష్కారాలకై ఎదిరి చూసే ఓపిక లేక ఆత్మహత్యలే దిక్కు అని రైతులు మరణిస్తున్నారు. ఈ మరణాలకు కారణం ఎవరు ? మరణించిన కుటుంబాలకు దిక్కు ఎవరు అని బాధిత కుటుంబాల సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే భూసమస్యల పరిష్కారాల ఫైళ్ళు కదలడం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు. పక్క జిల్లాలోని భూసమస్యల పరిష్కారాలు మాత్రం త్వరితగతిన పూర్తి అవుత న్నాయని అంటున్నారు. ఇప్పటికైనా చిగురుమామిడి మండలం లోని భూసమస్యల పరిష్కారానికి సంబంధించిన పెండింగ్ ఫైళ్ళు తక్షణమే పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.




# మెట్‌పల్లి ఐఎంఎ సేవలు హర్షణీయం

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పి.శ్రీధర్**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి ఐఎంఎ సేవలు అభినందనీయమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పి.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిక్షయ మి త్ర కార్యక్రమంలో భాగంగా ఐఎంఎ సహకారంతో 30మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పోషణభత్యం రూ.500తో పాటు ఆదనంగా దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. ఐఎంఎ ఆధ్వర్యంలో పోషణ కిట్లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఐఎంఎ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఐఎంఎ అధ్యక్షుడు గంగాసాగర్ మాట్లాడుతూ ప్రతినెల ఐఎంఎ ఆధ్వర్యంలో రూ.30వేలతో కూడిన పోషకాహార కిట్లను 30మందికి అందిస్తున్నట్లు తెలిపారు.ఐఎంఎ ద్వారా ఉచిత వైద్య శిబిరాలతో పాటు పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాస్, ఐఎంఎ సభ్యులు ఆనంద్‌బాబు, విద్యాసాగర్, జాకబ్ కిరణ్, వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, సాగర్‌పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ ఖోఖో క్యాంప్ పరిశీలించిన కమిటీ మెంబర్స్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాఘవాపూర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ ఖోఖో కోచింగ్ క్యాంప్‌ను శనివారం క్యాంప్ కమిటీ మెంబర్ సురేష్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రవి పరిశీలించారు. ఈవెంట్‌లో రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న రమ్యకు బహుమతి అందజేసి అభినందించారు. విద్యార్థుల ఆటను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి క్యాంప్ వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇన్‌ఛార్జి డాక్టర్ వేల్పుల సురేందర్ ఉన్నారు.





# కాంగ్రెస్ పార్టీ హిందువులకు వ్యతిరేకం కాదు

**- మతతత్వ రాజకీయాలు బిజెపి మానుకోవాలి - కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హిందువులకు, హనుమాన్ చాలీసాకు వ్యతిరేకం కాదని, బీజేపీ మతతత్వ రాజకీయాలను మానుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తోందన్నారు. పవిత్రమైన పూజా మందిరాల్లో పఠించవలసిన హనుమాన్ చాలీసా కాంగ్రెస్ కార్యాలయాల ముందు పఠించాలని పిలుపునివ్వడం బీజేపీ నాయకుల మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. యువతను రెచ్చగొట్టి వారి జీవితాలతో ఆడుకోవద్దన్నారు. బజరంగ్‌దళ్‌ను మాత్రమే బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ చెప్పలేదని, బజరంగ్‌దళ్, పీఎఫ్ఐ లాంటి విద్వేషాలను రెచ్చగొట్టే సంస్థలపై కేంద్రం రూపొందించిన యుఎపీఏ చట్టం కింద నిషేదిస్తామని చెపిపదన్నారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత కరీంనగర్‌ను ఏం ఉద్ధరించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే పరిహారం చెల్లించాలి

**- మంథని నియోజకవర్గం రైతులపై ప్రభుత్వం చిన్నచూపు**

**- ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** ఆకాల వర్షం ఈదురు గాలులతో మంథని నియోజకవర్గంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వేలాది ఎకరాల్లో పంటపోలాలు నీటిలో మునిగిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పంటనష్ట నర్వేచేసి రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు శనివారం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాశారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీవర్షాలకు మంథని నియోజకవర్గంలోని వేలాది ఎకరాల పంటపోలాలు నీటిలో మునిగిపోయాయని ధాన్యంకొనుగోలు కే ంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిపోయిందన్నారు. దీనితో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం దెబ్బతిన్నదని వెంటనే ప్రభుత్వం మంథని ప్రాంతంలో జరిగిన పంట నష్టంపైన సర్వేచేయించి రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. గత సంవత్స రం బారీవర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా పంట నష్టంపైన రెండు మూడుసార్లు వ్యవసాయ అధకారులు సర్వేచేసి ప్రభుత్వానికి నివేదించిన ఇంతవరకు ఏలాంటి పరిహారం అందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మంథని నియోజకవర్గం రైతులపట్ల చిన్నచూపు ఉందని రాష్ట్రంలోని రైతులందరిని ఒకేలా చూడాలని ఆయన కోరారు. ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం చెబుతున్నను కొన్ని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని రైస్‌మిల్లర్లు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైస్‌మిల్లర్ల ద్వార రైతుల ధాన్యం కొనుగోలుపై ఏలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఆకాల వర్షంతో నియోజకవర్గంలోని పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి, కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హార్, పలిమెల మండలాల్లో అనేక ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం నియోజకవర్గంలో 5000 ఎకరాలకు పైగా పంటనష్టం జరిగిందన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడ పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాసిన లేఖలో కోరారు. ఈ మేరకు ఈ మేయిల్ ద్వార వినతి పత్రాన్ని పంపించారు.



# విద్యుత్ పట్ల వినియోగదారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దు

**- జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ రాజిరెడ్డి**




**మల్యాల, ప్రభాత వార్త:** ప్రపంచానికి వెలుగునిచ్చే విద్యుత్ పట్ల రైతులు వినియోగదారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని, విద్యుత్ ప్రమాదాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ఉందని జగిత్యాల ఎన్‌పిడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ రాజిరెడ్డి అన్నారు. శనివారం మల్యాల రైతు వేదికలో విద్యుత్ భద్రత ప్రమాదాల నివారణపై సబ్ డివిజనల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల మండలాల అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ ఒక శక్తివంతమైనదని, దీని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలకు లోనై కుటుంబాలు వీధిన పాలవుతారని, ప్రతి రైతు, వినియోగదారుడు, విద్యుత్ సిబ్బంది సైతం విద్యుత్ పట్ల జాగ్రత్తలు వహించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణ భద్రతపై వహించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణ భద్రతపై అవగాహన సదస్సులను నిర్వహించి రైతులకు, వినియోగదారులకు విద్యుత్ వాడకంపై ప్రమాదం నివారణ పై జాగ్రత్తల గురించి వివరించాలని అన్నారు. రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద ఎర్తింగ్ పైపులు అమర్చుకోవాలని, తెగిపడిన కరెంటు తీగలు, వంగిన విద్యుత్ స్తంభాల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమీప సిబ్బందికి తెలపాలన్నారు. విద్యుత్ సిబ్బంది పనుల నిర్వహణలో లైన్ క్లియర్ పట్ల బాధ్యతయుతంగా చుట్టుపక్కల లైన్లను సిబ్బంది టీంగా చేపడితే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందితో పాటు సీనియర్ లైన్‌మెన్ సిబ్బంది కరెంటు పట్ల హెల్మెట్, గ్లౌజులు వంటి రక్షణ చర్యలతో పనులు చేపట్టి వినియోగదారులను సిబ్బంది, కుటుంబాలు వీధిన పడకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో మల్యాల విద్యుత్ ఏడి బాలలింగం, రెవెన్యూ అకౌంట్స్ ఆఫీసర్ రమేష్, మల్యాల, కొడిమ్యాల మండలాల ఏఈలు కమలేశ్వర్, శ్రీనివాస్, రఘునాథ్, శ్రీనాథ్ లు పాల్గొన్నారు.

# ఉత్పత్తి, ఉత్పాదకతపై జిఎం సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై జిఎం ఎ.మనోహర్ ముఖ్య అధికారులతో శనివారం సమీక్షించారు. సమావేశంలో ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసిపి 3, వకీలుపల్లి బొగ్గు ఉత్పత్తికి సంబంధించి విషయాలపై, యంత్రాల పని తీరుపై, విడి భాగాలు, పని స్థలాలు తదితర విషయాలపై చర్చించారు. సంస్థ సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అధికారులకు జిఎం దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, వకీలుపల్లి గని మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, అన్ని విభాగాల ముఖ్య అధికారులున్నారు.




# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

**- రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, కొనుగోలులో వేగం పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. శనివారం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ ధాన్యాన్ని, తేమ శాతాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. తూకం అధికంగా వేయడం గానీ, ధాన్యంలో కోతలు ఎట్టి పరిస్థితుల్లో పెట్టవద్దని అధికారులకు సూచించారు. కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు రశీదులు ఇచ్చి వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, కేంద్రాల నిర్వహకులు రశీదులు ఇవ్వకుంటే ఇందుకు సంబంధించిన అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్రాల నుంచి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని షిఫ్టింగ్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిఎస్ఓ తోట వెంకటేష్, డిఎంఓ ప్రవీణ్ రెడ్డి ఉన్నారు.



# ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఫారం 6, 7, 8ల దరఖాస్తుల వివరాలు పొలిటికల్ పార్టీలకు వివరించారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో బూత్ లెవల్ ఎజెంట్లను నియమించిన జాబితాను పొలిటికల్ పార్టీలకు అందజేయాలన్నారు. ఒకే బూత్ లెవల్ ఎజెంట్ పేరుతో ఒకటికి మించిన బూత్‌లు ఉన్నట్లయితే పొలిటికల్ పార్టీలకు తెలియజేసి మిగిలిన వాటి నుండి పేరును తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఆర్‌డిఓ ఆనంద్‌కుమార్, హుజూరాబాద్ ఆర్డిఓ హరిసింగ్, డిఆర్డిఓ శ్రీలత, ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, వివిధ పార్టీల ప్రతినిధులు, సిపిఐ ప్రతినిధి కాసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సిపిఐ(ఎం) మిల్కూరి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్‌చారి, బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి బండ రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన జిఎం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా జిడికె 11వ గని పనుల పురోగతి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా చందనాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీని ఖాళీ చేయించడంపై చర్చించారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ మంథని వీరబ్రహ్మాచారి, లెవన్ గ్రూప్ ఏజంట్ చిలక శ్రీనివాస్,న ఎస్టేట్స్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

# మెడికల్ హబ్‌గా మారిన కరీంనగర్

**- జిల్లా జడ్జి బి.ప్రతిమ**



**కరీంనగర్ ప్రభాతవార్త** అన్ని రకాల వైద్య సేవలతో కరీంనగర్ జిల్లా మెడికల్ హబ్‌గా మారిందని జిల్లా జడ్జి బి.ప్రతిమ తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, మొదటి అదనపు జడ్జి శ్రీవాణిలతో కలిసి జిల్లా జడ్జి బి.ప్రతిమ మెడిక్ క్యాంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కోర్టులో విధులు నిర్వహిస్తున్న జుడిషియల్ ఆఫీసర్స్, వారి కుటుంబ సభ్యుల కొరకు జిల్లా అడ్మినిస్టేషన్, వైద్య ఆరోగ్య శాఖల సహాకారంతో జిల్లా కోర్టులో కంప్లీట్ హెల్త్ కాంప్యులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నా రు. సబ్ జడ్జి అరుణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంపై అవగాహన సదస్సు

**రామడుగు ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మాదూరి టైలర్స్ వి పర్ నీడి ఫౌండేషన్ సభ్యులు మహిళలకు ఆన్‌లైన్ మోసాలు మహిళా చట్టాలు ప్రధానమంత్రి సురక్షబీమా యోజన పథకంపై అవగాహన కల్పించారు. ఇందులో బాగంగా ముఖ్య అథితిగా హజరైన స్థానిక ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మహిళలకు మహిళా చట్టాలపైన ఆన్‌లైన్ మోసలపైన గృహ హింస పైన 100 డయల్‌పై అవగాహన కల్పించారు. అదేవిధంగా టైలరింగ్ ద్వారా మహిళలకు చక్కని స్వయం ఉపాధి లభిస్తుందని తద్వారా వారికి ఆత్మగౌరవం పొందుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వివిధ అంశలపై అవగాహన కల్పిస్తున్న రైజింగ్ సన్ యూత్ సభ్యులను అభినందించారు. గ్రామీణ బ్యాంకు మేనేజర్ నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మంత్రి సురక్షభీమా యోజన పథకం గురించి వివరించి ప్రతి ఒక్కరూ ఎవరైనా 18 సంవత్సరాలు కలిగి 7 సంవత్సరాల వరకు 20 రూపాయలతో ఈ బీమా తీసుకోవాలని సూచించారు. దీని



ద్వారా ఏదైనా ప్రమాదంసంభవిస్తే 2 లక్షలు వారి నామినికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైసింగ్ సన్ యూత్ క్లబ్ జెట్టిపెల్లి అనిల్ సహకారంతో ఉచిత టైలరింగ్ శిక్షణలో పాల్గోంటున్న 30 మంది మహిళలు ప్రధానమంత్రి సురక్షబీమా యోజన పాలసీని ఎస్సై అంజయ్య చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రామడుగు గ్రామ మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్ గౌడ్, జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెలఅశోక్, అద్యక్షులు చిలుముల రమేష్, జెట్టిపల్లి అనిల్, జెట్టిపల్లి రేనుక, ట్రైనర్ మాదవి, గౌడ్ మహిళలు పాల్గొన్నారు.

# అశ్రునాయనాల మద్య ఆర్మీ జవాన్ పబ్బాల నఅఇల్ అంతిమయాత్ర



**గంగాధర ప్రభాతవార్త:**
అయన ఒక వీరుడు భారత భూమి కాపాడడానికి వెళ్లిన దీరుడు అంతలోనే మృత్యువు మరో 45 రోజుల్లో ఇంటికి వస్తానని కుటుంబానికి భరోసా కల్పించాడు. అంతలోనే అనంతలోకాలోకి వెళ్లి అందరి గుండెల్లో కన్నీటిని నింపిన వీర జవాన్ అందరి గుండెల్లో అశృనాయనాల మద్య అంతిమయాత్ర గంగాధర నుండి కొనసాగింది. వివరాల్లోకి వెళితే బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పబ్బాల అనిల్ భారతదేశం కోసం అర్మీలో చేరాడు. గత కొద్ది కాలంగా పనిచేస్తున్నాడు. భవిష్యత్తుపై కుటుంబానికి భరోసా ఇచ్చాడు. అంతలోనే జమ్మూ కాశ్మీర్‌లో హెలిక్యాప్టర్ రూపంలో మృత్యువు ఒడిలో చేరాడు. గత ఐదు రోజుల క్రితం విదుల్లో భాగంగా హెలిక్యాప్టర్ లో ప్రయాణం చేస్తుండగా అకస్మాత్తుగా ప్రమాదం జరిగి మరణించాడు. భారత ప్రభుత్వం అధికార లంచనాలతో బందోబస్తుల మద్య గంగాధర చౌరస్తా నుండి బోయినిపల్లి వైపు అంతిమయాత్ర కొనసాగింది. ఈ యాత్రలో ఆర్మీ ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తోపాటు అధికార, ప్రతిపాక్ష పార్టీ నేతలు, మిత్రులు బందువులు హజరై నివాళులు అర్పించారు.

# ఆర్మీ జవాన్ అనీల్‌కు క్రికెట్ క్రీడాకారులు సంతాపం



**పెగడపల్లి, ప్రభాతవార్త :**
మండలంలో గత కొన్ని రోజులుగా జరుగుతన్న ఆర్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శనివారం గంగాధర్ వెనుగుమట్ల జట్లు క్రికెట్ ఆడే ముందు జమ్ముకాశ్వీరిలో హెలికాప్టర్ ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి చెందగా ఆయనకు క్రీడాకారులు నివాళులు అర్పించి కొన్ని సెకన్ల మౌనంగా ఉండి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో వోరుగంటటి రమణరావు అభిమానులు, క్రీడాకారులు ఉన్నారు.

# సంస్కృతిక కళాకారుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ పడగల మానస

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామానికి చెందిన సంస్కృతిక కళాకారుడు గుగ్గిళ్ళ పర్శరాం తండ్రి కొన్ని రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ పడగల మానస రాజులు పరామర్శించారు. ఈ మేరకు పర్శరాం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట సర్పంచ్ రమేష్, ఎంపిటిసి లావణ్య ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# హనుమాన్ నగర సంకీర్తన విజయవంతం చేయండి



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణంలో ఈనెల 9న నిర్వహించే నగర సంకర్తీన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు హనుమాన్ భక్తులు కోరారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని పాత హనుమాన్ ఆలయం వద్ద హనుమాన్ దీక్ష స్వాములందరూ సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా స్వాములు మేడి శ్రీనివాస్, బొడిగె వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 9న హనుమాన్ నగర సంకీర్తన నిర్వహిస్తున్నామని హనుమాన్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. పాత మంచినీళ్ల బావి నుండి పట్టణంలోని పురవీదుల గుండా నగర సంకీర్తన కొనసాగుతూ పోస్టాఫీస్ వద్ద గల హనుమాన్ దేవాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. భక్తులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రథోత్సవంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సేవలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిదిలోని చాకుంట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జాతర మహోత్సవం సందర్బంగా నిర్వహించిన రథోత్సవంలో చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు. ఈ మేరకు రథోత్సవంలో వారు పాల్గోని కోలాటం నృత్యము, చేస్తూ వెంకటేశ్వరస్వామిని స్మరిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు ఆలయంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జ్ఞాన సరస్వతి సేవాదళ్ బృందం లీడర్ దండె రమాదేవి ఆద్వర్యంలో సుమారు 60 మందికి పైగా మహిళలు వారి సేవలను అందించారు. ఈ సందర్బంగా ఆలయ నిర్వహకులు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల సేవలను ప్రశంసించారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలి

**9వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె**



**పెగడపల్లి , ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ చేయాలని 9వ రోజు సమ్మెలో సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో జూనియర్ పంచాయతతీ కార్యదర్శులు శ్రమదానం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా కార్యదర్శులు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి వంశీ, కార్యదర్శులు ప్రేమలత, శంకర్, లావణ్య, పీటర్, పద్మ, మంజుల, హేమంత్, నిఖీల్ రెడ్డి, శ్రీకాంత్, రజని, ప్రవీన్, మధు, కారాబార్‌లు తదితరులు ఉన్నారు.

# గల్ఫ్ మృతుడి కుటుంబానికి పరామర్శ



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
గత రెండు రోజుల క్రితం ఇరాక్‌లో గుండెపోటుతో మృతిచెందిన జనగామ పర్శరాం కుటుంబ సభ్యులను తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామంలో శనివారం ఎంపీపీ పడగల మానస రాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్‌లు పరామర్శించి ఓదార్చారు. ఈ మేరకు డెడ్ బాడీని స్వగ్రామానికి రప్పించిన మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పర్శరాం కుటుంబ సభ్యులకు వారు తెలిపారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకునేలా మంత్రి కేటిఆర్‌కు విన్నవిస్తామని పర్శరాం కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. పర్శరాం కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఎంపీపీ పడగల మానస రాజు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు (ఫ్యాక్స్ డైరెక్టర్) మిరాల భాస్కర్ యాదవ్, ఎంపిటిసి దుర్గాప్రసాద్, బిఏస్పీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రామగుండంలో వేడెక్కుతున్న రాజకీయాలు...

- బహిరంగ లేఖలు విడుదల చేసే స్థాయిలో ప్రతిపక్షం
- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయండి
- మున్సిపల్ ప్రాంత అభివృద్ధికి 200 కోట్లు కేటాయించండి
- ఇసుక, బూడిద, ఉద్యోగాల మాఫియాను అరికట్టండి
- బయటి ప్రపంచానికి వెలుగులు, నీరు ఇస్తున్న ఈ ప్రాంత ప్రజలకు శుద్ధమైన తాగునీటినందించండి
- వట వృక్షంలా పెరిగిన నిరుద్యోగాన్ని నిర్మూలించండి
- అవినీతి అక్రమాలపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ
- మంత్రి కెటిఆర్‌కు బహిరంగ లేఖ రాసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గోదావరిఖని పట్టణానికి వస్తున్న సందర్భంగా ప్రశ్నించే గొంతుక అని భాజాప్తా ప్రతిపక్షం అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు తెరవేయాలని, సామాన్య ప్రజలకు న్యాయం జరగాలని, అందుకోసం ఎంత వరకైనా ప్రజాస్వామ్య పోరాటాలకు సంసిద్ధత వ్యక్తం చేశారు. తనదైన శైలిలో పోరాటాలకు తెరలేపారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే, టిఆర్ఎస్-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , తెలంగాణ ఉద్యమ కెరటం కోరుకంటి చందర్‌పై సమరానికి సై అంటున్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న కార్యకలాపాలను బహిర్గతం చేస్తూ రాష్ట్ర మంత్రి కెటిఆర్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి హోదాలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఒక బహిరంగ లేఖ రాశారు. అనేక ఆరోపణలతో కూడిన ఒక మూడు పేజీలలో పలు ప్రశ్నలు గుప్పిస్తూ అనేక సవాళ్లు విసిరాడు. అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.



ఆ లేఖను యథావిధిగా బహిర్గతం చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరుతో ఎమ్మెల్యే అనుచరులు కోట్ల రూపాయలు వసూలు చేసి మోసగించారని, ఈ క్రమంలో ముంజం హరీష్ అనే బాధితుడు ఆత్మహత్య చేసుకున్నాడని, మోసపోయిన ప్రతీ ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులను అనుసరించి వెంటనే ఆర్ఎఫ్‌సిఎల్‌లో 70 టెక్నిషియన్ ఉద్యోగాలు స్థానికులతో భర్తీ చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గొడవల వల్ల ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం జరగటం లేదని, వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రికి స్థలం కేటాయించి, నిర్మాణం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నిర్మించుకున్న రెండంతస్తుల బంగ్లా మంత్రే కట్టించారని, ఆయన పేరునే బంగ్లాపై రాసుకున్నారని చెప్తున్న నేపథ్యంలో నియోజక వర్గంలో ప్రతీ ఒక్క అర్హుడికి గిఫ్ట్‌గా డబుల్ బెడ్ రూం ఇండ్లు



ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతర్గాం, పాలకుర్తి మండలాలకు సాగునీరు అందించాలని పేర్కొన్నారు. రామగుండం జెన్‌కో ప్లాంట్‌ను యుద్ధ ప్రాతిపదికన విస్తరించాలని డిమాండ్ చేశారు. బిపిఎల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేటాయించిన ఆ భూముల్లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చేలా చూడాలని, రామగుండం కార్పొరేషన్‌కు 200 కోట్లు కేటాయించాలని, రామగుండం కార్పొరేషన్‌ను రుడాగా మార్చి స్మార్ట్ సిటీగా గుర్తించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీకి సింగరేణి నామకరణం చేస్తూ ఉద్యోగుల పిల్లలకు రిజర్వేషన్ కల్పించాలని పనేర్కొన్నారు. ఇసుక, బూడిద మాఫియా, ఉద్యోగాల దందాలతో ఈ ప్రాంతాన్ని దోపిడీల అడ్డాగా మార్చారని, వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. గోదావరికి కరకట్ట ఏర్పాటు చేయాలని, గోదావరి కలుషితం కాకుండా ఎస్‌టిపిలను ఏర్పాటు చేయాలని, ఇండస్ట్రీయల్, ఐటి పార్కుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వెంటనే ఎన్నికలకు ముందే నిర్మాణాలు చేపట్టాలని, అంతర్గాం కాందిశీకులకు ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లను ఇందులో పేర్కొన్నారు.

## గోదావరిఖనిలో మంత్రి కెటిఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో ఈ నెల 8న మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో, గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో రామగుండం నవ నిర్మాణ సభ పేరిట ఏర్పాటు చేసే బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం పర్యటనలో భాగంగా మంత్రి కెటిఆర్ ఇండస్ట్రీయల్ పార్కు, ఐటి పార్కులకు



శంకుస్థాపన చేసార్తరని, పోలీస్ కమీషనర్ నూతన భవనం ప్రారంభించి, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పైలాన్ ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. అనంతరం జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో మధ్యాహ్నం 3గంటలకు బహిరంగ సభ ఏర్పాటు చేస్తారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, జడ్పిటిసి ఆముల నారాయణ, నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, దీటి బాలరాజు, నడిపల్లి మురళీధర్ రావు, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, జెవి రాజు, నారాయణదాసు మారుతి, ఇంజపురి నవీన్, తిరుపతి నాయక్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 రోజులుగా రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నాలుగు సెంటర్లలో సిపిఎం ఆధ్వర్యంలో అర్హులైన పేద వారు గుడిసెలువేసుకొని పట్టాలు ఇప్పించాలని పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్థలాన్ని నిరుపేదలకు కేటాయించాలని, లేకపోతే మరిన్ని ఆందోళనలు చేవడంతామని హెచ్చరించారు.




కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు, మహేశ్వరీ, జిల్లా కమిటీ సభ్యులు సీపల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, లావణ్య, బిక్షపతి, నాయకులు మోదుంపల్లి శ్రావణ్, శివాజీ తదితరులున్నారు.




## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ శారద దంపతులు అత్యంతభక్తి శ్రద్ధలతో దీక్ష తీసుకున్న స్వాములకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఆలయంలో ప్రధాన అర్చకుడు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్షా పరులు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష తీసుకున్న సాములకు అన్న సంతర్పణం చేయడం చాలా సంతృప్తిగా అనిపిస్తుందని అన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రజలకు, హనుమాన్ దీక్షాపరులకు, భక్తులకు ముందస్తుగా పెద్ద హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బెల్లంకొండ భాస్కర్ రెడ్డి, బండారి రాయమల్లు, కందే సాగర్, పాశం శ్రీనివాస్ యాదవ్, అర్జున్ నాయక్, హరిహర నాయక్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల పోర్టల్ ప్రారంభించిన పెద్దపల్లి ఆర్డీఓ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



వయో వృద్ధుల పోర్టల్‌ను పెద్దపల్లి ఆర్డీవో డి.వెంకట మాధవ రావు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ప్రారంభించారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానటరింగ్ సిస్టమ్ (టిఎస్‌సిఎంఎంఎస్) తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం (ఎంఎడబ్ల్యూపిఎస్‌సి) చట్టం, 2007 సంబంధిత రాష్ట్ర నియామకాల ప్రకారం మెయింటెనెన్స్ కేసులను ఫైల్ చేసి ప్రక్రియ అవాంతరాలు లేకుండా పారదర్శకంగా ఉండేలా పోర్టల్ రూపొందించబడిందని తెలుపుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాధారణకు గురి అయిన తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చూసుకొని పిల్లలపై ఆన్‌లైన్‌లో సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టంట్ వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. వయోవృద్ధులు మొబైల్ ఫోన్ ద్వారా, ఇతర ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా గానీ ఈ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, సంబంధిత అధికారులున్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

రామగిరి - ప్రభాతవార్త

ఐకెపి వివోఏలుచేస్తున్న నిరవధిక సమ్మెకు ప్రభుత్వం స్పందించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం తాహసీల్దార్‌కు, ఎంపిడివో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసరాల దృష్ట్యా చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నామని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# ఉద్యమ ఆకాంక్షను నీరుగార్చిన సీఎం కేసీఆర్

- సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి
- నిరుద్యోగ యువ సంఘర్షణ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు



గంభీరావుపేట, ప్రభాతవార్త : కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షను ముఖ్యమంత్రి కేసీఆర్ నీరు కార్చారని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. నిరుద్యో యువ సంఘర్షణ బహిరంగ సభ పురస్కరించుకొని శనివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గమాట్లాడుతూ గంపెడు ఆశతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించక నిరుద్యోగ యువత ఉసురు తీసిందని మండిపడ్డారు. తన కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చి రాష్ట్ర యువతను కేసీఆర్ మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ఈ నెల 8న హైదరాబాదులో జరిగే నిరుద్యోగ సంఘర్షణ సభకు ఏఐసిసి ఉపాధ్యక్షురాలు ప్రియాంక గాంధీ పాల్గొంటుండగా పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలనను సమాధి చేసే వరకు ప్రతిఒక్కరూ నిరంతరం పోరాడాలన్నారు. ఉద్యమంలో యువత పాత్ర కీలకమన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందని విమర్శించారు. ప్రకటనలే తప్ప ఉద్యోగాల భర్తీ లేదని పేపర్ లీకేజీలకు పాల్పడుతూ నిరుద్యోగులను కేసీఆర్ నిండా ముంచారని పాలన తీరును తుర్పారబట్టారు. కాంగ్రెస్ తలపెట్టిన నిరుద్యోగ సంఘర్షణ సభకు భారీ సంఖ్యలో యువత తరలిరావాలని కోరారు. సమావేశంలో పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మెడ భాస్కర్, సీనియర్ నాయకులు విట్టల్‌గౌడ్, వంగ సుభాష్‌రెడ్డి, ఎలుక రాజు, జోగు సురేష్, గంగి స్వామి, పెద్దూర్ గణేష్, మహమ్మద్ ఈదుల్ తదితరులు పాల్గొన్నారు.

# సవాల్‌కు సై అన్న బీజేపీ నాయకులు



ముస్తాబాద్, ప్రభాతవార్త : బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, పోతుగల్ సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు గత రెండు రోజుల క్రితం పత్రికా ముఖంగా బీజేపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని విసిరిన సవాల్‌ను మేము స్వీకరిస్తున్నామని అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకోవడానికి పోతుగల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ నాయకులు సందర్శించిన సందర్భంలో రైతులు టార్పాలిన్ కవర్లు లేవని ధాన్యం తడుస్తుందని పలు సమస్యలను నాయకుల ముందు ఏకరువు పెట్టగా రైతుల సమస్యలు తీర్చాలని ధర్నా రాస్తారోకో నిర్వహించి పీఏసీఎస్ తీరుపై పలు ఆరోపణలు చేయగా స్పందించిన చైర్మన్ మా హయాంలో రైతులకు చేసిన సేవలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని చేసిన సవాల్‌ను స్పందించిన బిజెపి నాయకులు ఆదివారం ఉదయం పది గంటలకు పోతుగల్ మార్కెట్ యార్డులో రైతుల సమక్షంలో బహిరంగ చర్చకు మేము సిద్ధమని తెలపడంతో సై అంటే సై అనే విధంగా పరిస్థితి నెలకొంది. రైతుల కోసం ఏం చర్చ జరుగుతుందో దాని వల్ల రైతులకు ఎలాంటి మేలు కలుగుతుందోనని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా రైతుల మేలుకోసం చర్చ జరగాలని రైతులంతా కోరుకుంటున్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, ఉపాధ్యక్షుడు ఎదునూరు గోపి, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు అంజాగౌడ్, పార్టీ జిల్లా నాయకులు మల్లారపు సంతోష్‌రెడ్డి, మీస శంకర్, సత్యం, దేవేందర్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలి

- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలంలోని రామారావుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని శనివారం ప్రతిష్టించగా ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ దేవత పోచమ్మతల్లి దీవెనలు గ్రామ ప్రజలందరిపై ఉండి ప్రాంతాన్ని చల్లగా చూడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా పోచమ్మతల్లి దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు పులి సత్యంగౌడ్, దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు సంజీవ్, ఆది సత్తన్న, పెద్ది బీరయ్య, లోలేటి రాములు, ఆది సుధాకర్, పోతుగంటి వేణు, కృష్ణస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, ఆనందరెడ్డి, నల్ల నరసింహారెడ్డి, చిన్న శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిగిరి మోహన్, పెద్దిగిరి తిరుపతి తదితరులు ఉన్నారు.

## యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి



ముస్తాబాద్, ప్రభాతవార్త : యువత కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సరూర్ నగర్‌స్టేడియంలో నిర్వహించనున్న యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు, పేపర్ లీకేజీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఇలా పలు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ రైతులకు వరంగల్ డిక్లరేషన్ ప్రకటించినట్లుగానే నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏం చేయబోతున్నాం అనేది ప్రియాంక గాంధీ వివరించబోతున్నారని కావున సోమవారం సాయంత్రం మూడు గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే సభకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డు మెంబర్ దీటి నర్సింలు, ఆరుట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ జంగ్ సైరన్ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి

- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త : ఈ నెల 8వ తేదీన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సరూర్ నగర్‌లో ప్రియాంక గాంధీ ముఖ్య అతిథులుగా జరిగే నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులు నిరుద్యోగ యువత ఎన్నో రకాల పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అంటూ ఎలక్షన్ హామీలు ఇచ్చి కనీసం ఊరికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. 9 ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నోటిఫికేషన్ ఇస్తూనే పేపర్ లీకేజీలు చేస్తూ ఒకవైపు మోసం చేస్తుంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండుకోట్ల ఉద్యోగాల భర్తీ చేస్తామని మోండి చేయి చూపించిందని మండిపడ్డారు. కేవలం పోలీసు ఉద్యోగాలు తప్ప మరే ఉద్యోగాలు కూడా భర్తీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువతకు అండగా నిరుద్యోగ యువతకు భరోసా కల్పించేందుకు యువ సంఘర్షణ సభ ద్వారా ఈ ప్రభుత్వాలను ఎండగట్టేందుకు ప్రతి నిరుద్యోగి, యువత, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, పులి సత్యం, గ్రామశాఖ అధ్యక్షులు కృష్ణస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, ఆనందరెడ్డి, నల్ల నరసింహారెడ్డి, పెద్ద శ్రీనివాస్‌రెడ్డి, ముస్కు చిన్న శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిగిరి మోహన్, పెద్దిగిరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ అనిల్‌కు మౌనం పాటించి సంతాపం తెలిపిన మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు



వేములవాడ, ప్రభాతవార్త : జమ్మూ కాశ్మీర్ హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన బోయినపల్లి మండలం మల్కాపూర్‌కు చెందిన జవాన్ పబ్బల్ల అనిల్ ఆత్మకు శాంతి చేకూరాలని వేములవాడ పట్టణంలోని మార్నింగ్ క్రికెట్ క్లబ్(ఎంసిసి) ఆధ్వర్యంలో శనివారం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ క్రికెటర్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ దేశ ప్రజల సంరక్షణలో భారత ఆర్మీ జవాన్లు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు. జవాన్ పబ్బల్ల అనిల్ ప్రమాదంలో మరణించడం ఆయన కుటుంబానికి తీరని లోటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనిల్ కుటుంబాన్ని ఆదుకుంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో మోటూరి ప్రవీణ్, ప్యాగ సంతోష్, రమణరావు, బైరి సతీష్, గిరి, నగేష్, రాజు, రాము, భరత్, రాకేష్, పెద్ద మహేష్, అజయ్, శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే దాసరి




**ఓదెల, ప్రభాత వార్త:** తడిచిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి తెలిపారు. ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కునారపు రేణుక దేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కొన్ని ఆటంకాలు సృష్టిస్తుందని, ఎఫ్‌సిఐ అధికారుల కు సరైనా నిబంధనలో అనుమతి లో ఇవ్వకపోవడంతోనే రైతులు ఇబ్బంది పడుతున్నారని సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఎలాంటి నష్టం లేకుండా కొనుగోలు చేస్తుంది అన్నారు. ఓదెల మండలంలోని ఎస్ఆర్ఎస్‌పి చిన్న పెద్ద కాలువల పూడికలను తీయుటకు తగు చర్యలు తీసుకో వాలని స్థానిక అధికారులను ఆదేశిం చారు. వివిధ గ్రామాలలో నక్ష ప్రకారం గతంలో ఉన్న బండ్ల బాట భూములను వెంటనే సర్వే చేయాలని తహశీల్దార్ కు సూచిం చారు. గ్రామాల్లో పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు గ్రామపంచా యతీలో ఉన్న నిధులను కేటాయించి పూర్తి చేయాలని గ్రామ సర్పంచులకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. రానున్న అక్టోబర్ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సూచనలు ఉన్నాయని కాబట్టి మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తే వెంటనే బిల్లులు వస్తాయని వారన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో సమస్యల గురించి చర్చించగా నా దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపిపి రేణుక దేవి తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో అబ్దుల్ వాజీద్, వ్యవసాయ అధికారి నాగార్జున, ఏపిఎం లతా మంగేశ్వరి, ఎంఈవో ఏ. రాజయ్య, అర్‌డబ్ల్యూఎస్ పంచాయతీ రాజ్ మండల అధికారులు ప్రవంతి, సమ్మిరెడ్డి, విద్యుత్ అధికారులు మల్యా రాయమల్లు, మోహన్ నాయక్, సర్పంచులు, ఎంపిటిసిలు జీల తిరుపతి, ఆరెల్లి సరోజన, బోడకుంట లక్ష్మి, ఐరెడ్డి సరోజన, కొరంగుల శ్రీనివాస్, సర్పంచులు ఆళ్ళ రాజిరెడ్డి, గుండెటి మధు యాదవ్, తెలుసూరి కొమురయ్య, కోట దామోదర్ రెడ్డి, అంబాల సంధ్యారాణి, కల్లపల్లి సరిత, తిప్పారపు చిరంజీవి, గోవిందుల ఎల్లస్వామి, సామ మనమ్మ, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరి అంధులకు చూపున ప్రసాదించిన లచ్చయ్య



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల నివాసి బోడకుంట లచ్చయ్య మరణించగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్‌విపి గాజుల సతీష్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ ఎల్‌విపి ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత కుమార్తెలు రాజేశ్వరి, మల్లయ్య, సమ్మక్క, రాజన్న, కోమల, రమేష్, సహకరించిన బోడకుంట కుమార్ వర్మ, రమేష్, సతీష్, కుటుంబ సభ్యులకు మెరుగు సారంగం, వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, భీమనపల్లి, పృథ్వీరాజ్ ధన్యవాదములు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కెయస్. వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్, త్రివేది అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

# వైభవంగా రథోత్సవం



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బారులు తీరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీల కుమార్, ఉప సర్పంచ్ భాను చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి తోటి ఉద్యోగుల ఆర్థిక సహాయం



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రానికి చెందిన 108 డ్రైవర్ గులాం రిజ్వాన్ గత మార్చి నెలలో గుండెపోటుతో మరణించగా తోటి 108, 102 తో పాటు పార్థీవ దేహం సిబ్బంది 60వేల ఆర్థిక సహాయం ను మృతుని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.

# డీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి బోధనా వృత్తిలో స్థిరపడాలనే ఆసక్తి గల అభ్యర్థులకు అవకాశం కల్పించే డిప్లోమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, డిప్లోమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులలో చేరుటకు నిర్వహించే డిప్లోమా ఇన్ ఎలిమెంట్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అయ్యాయని డైట్ ప్రిన్సిపల్ మొండయ్య తెలిపారు. ఇంటర్మీడియట్ లో కనీస 50 శాతం మార్కులు గల ఓసి, బిసి అభ్యర్థులు, 45 శాతం మార్కులు గల ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, మార్చి 2023 లో ఇంటర్ పరీక్షలు రాసిన వారు అర్హులని వివరించారు. ధరఖాస్తులకు చివరి తేది ఈ నెల 22 అని తెలిపారు. సాంకేతిక సమస్యలు రాకుండా ఉండుటకు వీలయినంత త్వరగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ ను సందర్శించాలని పేర్కొన్నారు. పరీక్ష జూన్ 1న ఆన్‌లైన్ లో ఉంటుందని తెలిపారు.

# గిరిజనులకు వరం గిరి వికాస్ పథకం



**చందుర్తి, ప్రభాతవార్త :** గిరి వికాస్ పథకం గిరిజనులకు వరం లాంటిదని చందుర్తి ఎంపీడీవో రవీందర్ అన్నారు. చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలో గిరి వికాస్ పథకాన్ని ఎంపీడీవో రవీందర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో గిరిజనుడైన భూక్య బిఖ్యకు ఈ పథకాన్ని మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, ఎంపివో ప్రదీప్, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచాలని వివోఏల నిరాహార దీక్షలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



తమ వేతనాలు పెంచాలని కోరుతూ వివోఏలు సమ్మె బాట పట్టారు. శనివారం స్థానిక ఇందిరా క్రాంతి కార్యాలయం ముందు వివోఏలు నిరాహార దీక్ష చేపట్టారు. వివోఏల సంఘం అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని తమ వేతనాలను 26 వేలకు పెంచాలని స్వరూప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా ఐదు లక్షలకు కేటాయించాలని, ఆరోగ్య భీమా చేపట్టాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. శనివారం నుండి విధులను బహిష్కరించి వేతనాలను పెంచే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వినోద, సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజిత, గంగ, శేషాద్రి పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులపై దాడికి పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం సనుగుల అటవీ ప్రాంతంలో అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి భూమి సాగు చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి విజయ మల్యాల రేంజ్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లగా సిబ్బందిని ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టి సెక్షన్ ఆఫీసర్, సిబ్బందిపై దాడి చేసి విధులను ఆటంకం కలిగించిన రామారావుపల్లి గ్రామానికి చెందిన నగర్ల తిరుపతి, సనుగుల గ్రామానికి చెందిన ముచ్చర్ల ఎల్లయ్య, ముచ్చర్ల లచ్చయ్య దేవుని తండా గ్రామానికి చెందిన ఆజ్మీరా బోజ్యలపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ అన్యాక్రాంత అటవీ భూములను సాగుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజలకు సేవలు అందించడం నా అదృష్టం

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండలంలోని శంషాబాద్ గ్రామపంచాయితీ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రసాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామం లో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30. 30లక్షలు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో గ్రామపంచా యితీ చిన్నదైనప్పటికీ గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూ.50లక్షలు నిధులు మంజూరు చేశామని అన్నారు. శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రమేష్, దేవా సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకుల నర్సింగారావు, సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కాంగ్రెస్ నేతల సంఘీభావం

ముత్తారం, ప్రభాతవార్త.



పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ముత్తారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టి నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతూ జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని, ఓపిఎస్‌ను వెంటనే జెపిఎస్‌లుగా కన్వర్ట్ చేసి, వెంటనే రెగ్యూలర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సమ్మె ఖర్చుల కోసం 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదం శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి గౌడ్, యూత్ నాయకులుదాసరి పవన్ కళ్యాణ్, ఇనుముల ప్రదీప్ కుమార్, బైరి రాజు తదితరులున్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని లక్కారం, పారుపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ సందర్శించారు. గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ఆ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. సాధ్యమైనంత వరకు ఏటవాలుగా ఉన్న ప్రాంతంలో వరి ధాన్యం ఆరబోయవద్దని, సమంగా ఉన్న ప్రదేశంలో ఆరబోయాలని సూచించారు. తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఉండేందుకు 5 గ్రామాల ఉప్పును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. తద్వారా ధాన్యం రంగు మారకుండా ఉంటుందని తెలిపారు. ఆయనతోపాటు ఎఈవోలు శ్రీలేఖ, హారిక ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

ముత్తారం, ప్రభాతవార్త.



సిఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం అని మాజీ ఎంపీపీ, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి అన్నారు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన జంగపల్లి లింగమ్మ, వేముల నరేష్, వంగల మణెమ్మలు ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు జంగంపల్లి లింగమ్మకు 36వేల రూపాయలు, వేముల నరేష్‌కు 16వేల రూపాయలు, వంగల మణెమ్మకు 12వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో మాజీ ఎంపీపీ, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి చెక్కులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఒడ్డె తిరుమల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, వార్డు సభ్యులు కూరాకుల సంపత్, చిలువేరి నరేష్, నాయకులు గుర్రాల రాజయ్య, అగ్గిమల్ల కొమురయ్య, వగల మల్లారెడ్డి, దోరి వీరాస్వామి, హనుమంతు తదితరులున్నారు.

## జూనియర్ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపిన మండల సర్పంచ్‌లు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గత 9 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం తమ సాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సముద్రాల రమేష్, మేడగోని సతీష్, తుంగాని సమ్మయ్య యాదవ్, వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, పర్స లక్ష్మి తదితరులున్నారు.

### పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మహేందర్‌రెడ్డి మద్దతు

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె మంగళవారంతో ఐదవ రోజుకు చేరింది. భాజపా నాయకులు సమ్మెకు మద్దతు ప్రకటించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. వెంటనే వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గుండాటి వెంకట్‌రెడ్డి, భాజపా మండలాధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు బోద మల్లేశం, అజయ్, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, లింబాద్రి, పంచాయతీ కార్యదర్శులు పురుషోత్తం, ఉస్మాన్, జ్యోతి, స్రవంతి, ప్రవీణ్, రమేష్, కృష్ణ, మహేష్, రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం రాంనగర్ (16వ వార్డు) కౌన్సిలర్ తారక వాణి రఘువీర్ దంపతులు కాంగ్రెస్ పార్టీ వీడి తమ అనుచరులతో కలిసి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గులాబి కండువావేసి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## పెర్సపెన్ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

జైనూర్, ప్రభాతవార్త :

ఆదివాసిల కుల దేవతలు పేర్సపెన్ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం మండలంలోని దేవుగూడ గ్రామంలో నాగ్బిడియ మెస్రం శంశయుల పేర్సపెన్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఉత్సవాలకు ప్రతీ ఒక్కరూ పాల్గొని సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## జూలపల్లిలో అనారోగ్యం బారిన పడిన పేదింటి చెల్లికి పెద్దన్నగా ఆర్థిక సహాయం

### అందజేసిన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆదేశాల మేరకు జూలపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి కమ్యూనిటీ,నిరుపేద కుటుంబానికి చెందిన గూడెల్లి సరోజన కీర్తిశేషులు అంజయ్య, కూతరు శ్రావణి ఇటీవలే అనారోగ్య కారణాల చేత హాస్పిటల్‌లో ఉండగా నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు వేల్పుల దేవేందర్ నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అంతే కాకుండా ప్రతి నెల వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందిస్తానని తెలియజేసి,వారి కుటుంబ సభ్యులకు నేనున్నా అనే భరోసా ఇవ్వడం జరిగింది. జూలపల్లి మండలంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఎవరికి ఏ ఆపద వచ్చినా వారిలో ఒక కుటుంబ సభ్యుడిగా,నా శక్తి మేరకు సహాయం అందించడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పునరుద్ఘాటించారు. దీనికిగాను వారి కుటుంబ సభ్యులు,పద్మశాలి కమ్యూనిటీ సంఘ సభ్యులు,నాయకులు రఘువీర్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు. జిల్లాలోని చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా వాణి,ఫిర్యాదుల ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రత్యేక చొరవతో తీసుకొని ప్రజా వాణి ఏర్పాటుకు కృషిచేశారు. మండలంలోని బాబాపూర్,రణవెల్లి, లంబడిహెట్టి, గంగాపూర్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొని 169 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ మస్కూర్ అలీ తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలపై వచ్చాయని, భూ విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు, పేరు తప్పుగా పడటం, కొత్త పట్టా పాసు పుస్తకాలు రాకపోవడం, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పరిష్కారం కోసం కృషిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని అధికారులను కోరారు. కాగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం ప్రజా ఫిర్యాదుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుండగా స్వయాన కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం కోసం కృషిచేయడంతో ఇక్కడి ప్రజల్లో ఆనందం నెలకొంది. ఇక్కడికి వచ్చిన కలెక్టర్, జేసితో పాటు ఇతర అధికారులకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ప్రజా వాణికి వచ్చిన ప్రజలకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జేసి రాజేశం, ఆర్డీవో రాజేశ్వర్, ఎంపీపీలు డుబ్బుల నానయ్య, జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, ఎంపిడిఓ మహేందర్, సర్పంచ్ లక్ష్మి, నాయకులు డుబ్బుల వెంకయ్య, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా అనేక నూతన సంస్కరణలు

**-ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మహిళల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా అనేక నూతన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్న సదుద్దేశంతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీడీసీ సమావేశ మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జైనథ్, మావల, ఆదిలాబాద్ గ్రామీణ మండలాల ఐకేపీ మండల సమాఖ్య సభ్యులకు ట్రాక్టర్‌లను పంపిణీ చేశారు. కస్టమ్ హైరింగ్ పద్ధతిన ట్రాక్టర్లను అవసరమైన వారు వాటిని వినియోగించుకొని సమాఖ్యలకు అద్దె చెల్లించనున్నారు. ఇందుకు ఆయా మండల సమాఖ్యలు ఏడున్నర లక్షల రూపాయలను చెల్లించగా, ప్రభుత్వం రెండున్నర లక్షల సబ్సిడీని అందించింది. ఈనేపథ్యంలో ఆయా మండలాలకు కేటాయించిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం సభ్యులకు వాటిని పంపిణీ



చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమ్ హైరింగ్ సెంటర్ల కోసం ఐకేపీ మండల సమాఖ్యలకు ఒక్కొక్క ట్రాక్టర్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లు అవసరమైన వారు వాటిని వినియో గించుకొని అద్దె చెల్లించాలని, తద్వారా సమాఖ్యలకు ఆదాయం లభిస్తుందన్నారు. ఇదిలా ఉంటే బీజేపీ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాసీం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్య క్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు నల్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

# ఈసారి నిర్మల్‌లో ఎగిరేది కాషాయ జెండానే

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈసారి నిర్మల్ నియోజకవర్గంలో ఎగిరేది కాషాయ జెండా అని నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మామడ మండలంలోని కమల్‌కోట్ గ్రామానికి చెందిన 150 మంది యువకులు మామడ మండలం కమల్‌కోట్ సుధీర్‌రెడ్డి,



శ్రీరామ్‌రెడ్డి, నరేంధర్‌రెడ్డి, దేవేంధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దాదాపు 150 మంది యువకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. గ్రామంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఆడ పడుచులు మంగళహారతులతో మహే శ్వర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహే శ్వర్‌రెడ్డి



మాట్లాడుతూ మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి అవినీతి, అక్రమాలపై విరిచు కుపడ్డారు. మాయమాటలతో తొమ్మి దేళ్లుగా అధికారంలో ఉన్న కబ్జాల రెడ్డి, తన సొంత కుటుంబ సభ్యుల ఆస్థులనఉ పెంచు కోవడం తప్పా, ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేక పోయారని విమర్శించారు. కమల్ కోట్‌లో కనీసం ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించలేని మంత్రి, తన సొంతూరు ఎల్లపల్లిలో మాత్రం ఇండ్లు కట్టించాడని మంత్రిపై మండి పడ్డారు. దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న జూట మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరకు వచ్చా యని అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కబ్జాలు, అవినీతి పలన నుంచి నిర్మల్ ప్రజలకు విముక్తి కల్పిస్తాం అని హామీనిచ్చారు. కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ లోనూ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

నిర్మల్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏప్రిల్ 22న ప్రారంభమై 6 మే వరకు ఈ సమ్మర్ క్యాంపులో వివిధ రంగాలలో హైదరాబాద్ నుంచి వచ్చి ఆదిత్య సంజయ్ బృంధం విద్యార్థులకు మెలకువలను నేర్పించారు. ఈ సమ్మర్ క్యాంపులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, ఏకలవ్య ఫౌండేషన్ ట్రైబల్ వెల్ఫేర్ నుంచి మొత్తం 200 మంది విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొని హైదరాబాద్ నుంచి వచ్చిన ట్రైనింగ్ బృంధం విద్యార్థులకు డిజైనింగ్, రాజకీయాల్లో పరిజ్ఞానం, లీడర్ షిప్‌లో క్వాలిటీస్ విశ్వసంలో నక్షత్రాలు వాటిలోని మెలకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాపురావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. విద్యార్థులు చదువులో రాణించి మంచి ఉన్నత స్థానంలో నిలవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులనఉ ఏర్పాటుచేసిందని తెలిపారు. అలాగే అంబేద్కర్ తన జీవితంలో ఎప్పుడూ కూడా సుఖాలు చూడలేదని అడుగడుగునా అవమానాలు ఎదుర్కొని కష్టాలను ఎదిరించి దేశానికి ఆదర్శంగా, మార్గదర్శకుడిగా మారాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్ స్వర్ణలత, గురుకుల ఉపాధ్యాయులు జడ్పిటిసి సంధ్యారాణి, మార్కెట్ చైర్మెన్ రుక్మన్‌సింగ్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు చీఫ్ మినిస్టర్ కప్ 2023

దండేపల్లి, ప్రభాతవార్త



గ్రామ స్థాయిలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకకే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ చీఫ్ మినిస్టర్ కప్ 2023 ప్రవేశపెట్టారని దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన మండల కమిటీ సభ్యులచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ స్థాయిలో క్రీడ నైపుణ్యత కలిగిన 15 సంవత్సరాల వయస్సు నుండి 36 సంవత్సరాల వయస్సు వరకు గ్రామ స్థాయిలో యువతీ యువకులను ఎంపిక చేసి మండల స్థాయికి 12 మే 2023 తేదీలోగా సమర్పించాలి వీరికి మండల స్థాయిలో 15 మే నుండి 17 మే వరకు పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయికి 28 మే నుండి 31 మే వరకు నిర్వహిస్తారు. కాబట్టి గ్రామ స్థాయిలో క్రీడా నైపుణ్యత ఉన్న ఆసక్తిగల యువతీ యువకులు క్రీడా పోటీలలో పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొనే జాబితాను జెడ్పిహెచ్ఎస్ పిడి రవికి లేదా మండల పరిషత్ కార్యాలయం నందు ఇట్టి జాబితాను 11వ తేదీ లోపు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎంపిడిఓ మల్లేశం, డిప్యూటీ తహసిల్దార్ విజయ, ఎస్ఐ కె. ప్రసాద్, ఆర్ఐ రంజిత్, జెడ్పీహెచ్ పిడి ఎస్ రది, సిఆర్పి నరేష్, ఎంపీపీ సీనియర్ అసిస్టెంట్ అరుణ్ పాల్గొన్నారు.

# దళితబంధు అవినీతిపై కండ్లకు గంతలతో నిరసన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నల్ల గుడ్డలను కండ్లకు కట్టుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడారు. దళిత బంధు పథకంలో అవినీతి అక్రమాలు కమిషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడం జరిగిందని, మరి దళిత బంధులో అవినీతికి పాల్పడ్డా ఎమ్మెల్యే లిస్టును తక్షణమే బయట పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర గవర్నర్ తక్షణమే అవినీతి పాల్పడ్డా ఎమ్మెల్యే లిస్టును సీఎం దగ్గర నుంచి తెచ్చుకోవాలని, ఇదే సందర్భంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై సుమోటో కేసు నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్లు పాలేవు గణేష్ మాదిగ, బరుకుంట సుభాష్ మాదిగ, ఉప్పులేటి శ్రీను మాదిగ, ఆరెపల్లి గణేష్ మాదిగ, దుబ్బాక చందు మాదిగ, పసుల శ్రీకాంత్ మాదిగ పాల్గొన్నారు.

# మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం రాంనగర్ (16వ వార్డు) కౌన్సిలర్ తారక వాణి రఘువీర్ దంపతులు కాంగ్రెస్ పార్టీ వీడి తమ అనుచరులతో కలిసి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గులాభి కండువావేసి సాదరంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# పెర్సపెన్ దేవాలయాల అభివీద్ధికి ప్రత్యేక కృషి

జైనూర్, ప్రభాతవార్త :

ఆదివాసిల కుల దేవతలు పేర్సపెన్ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఆసిపాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శినవారం మండలంలోని దేవుగూడ గ్రామంలో నాగ్బీడియ మెస్రం శంశయుల పేర్సపెన్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఉత్సవాలకు ప్రతీ ఒక్కరూ పాల్గొని సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పేర్సపెన్ దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థ త్రాగునీరు, మరుగుదొడ్లు సదుపాయం కల్పిస్తామని అన్నారు. జైనూర్ మండలంలో ఏడు పేర్సపెన్ దేవాలయాల్లో భక్తుల కోసం ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ. 3 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్‌లు ఆత్రం షార్జా బాయి, ఆత్రం జాలీంషా, దరంసింగ్, బిఆర్ఎస్ యువ నాయకులు మెస్రం అంబాజీరావు, పేర్సపెన్ కటోడ మెస్రం మారు, మెస్రం దౌలత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యువతకు స్ఫూర్తి ప్రదాత మంత్రి కేటీఆర్

**- మంత్రి కేటీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి**
**- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ యువతకు స్ఫూర్తి ప్రదాత రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ నెల 8న మంత్రి కేటీఆర్ రామగుండం పర్యటనలో భాగంగా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారని, బహిరంగ సభను వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌లు పరిశీలించారు. బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తూ, తగు సలహాలు, సూచనలు చేశారు. సభకు వచ్చే ఎవరికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. రామగుండం నియోజక వర్గంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్

## ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**- మర్రిపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**వేములవాడ, ప్రభాతవార్త** : ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలో ఆయన సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్‌ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, రూరల్ సీఐ భన్సీలాల్, ఎస్ఐ నాగరాజు, సర్పంచ్ మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త** : నంది కమాన్ కూడలి ప్రవేశద్వారంను ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం వేములవాడ పట్టణంలోని పలు అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలోని మూలవాగు బండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ పట్టణ ప్రజలకు సరికొత్త అనుభూతినిచ్చేలా, పిల్లలు పెద్దలు, ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకర వాతావరణంలో సేదతీరేలా బండ్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇప్పటికే సింహభాగం పనులు పూర్తయినందున పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మల్లారం రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. జూన్ రెండు లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మున్సిపల్ ఏఈ నర్సింహా ఉన్నారు.

# గంజాయిపై పోలీసుల ఉక్కు పాదం

**జిల్లాలో గంజాయి,మత్తుపదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు**
**గంజాయి,మత్తుపదార్థాలు నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం**
**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**
**పిల్లలలో డ్రగ్స్,మాదకద్రవ్యాల నిర్మూలనకే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త** : గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకు జగిత్యాల జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మత్తు పదార్థాల నిర్మూలన,పిల్లల రక్షణ అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ యంత్రాంగానికి,సిడిపిఓ సూపర్వైజర్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం సఖి సెంటర్ చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందికి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య,జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ యంత్రాంగం మొత్తం కూడా మత్తు పదార్థాలైన గంజాయి,ఇతర వాటిపై రూపుమాపడానికి ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేస్తున్నామని ఒకవేళ ఎవరైనా పిల్లలను టార్గెట్ చేసి వారికి మత్తు పదార్థాలను ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎవరు కూడా మత్తు పదార్థాలకు బానిస కావద్దని పిల్లలందరూ కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.పిల్లలు మాదక ద్రవ్యాలు అలవాటు పడకుండా మాదక ద్రవ్యాలు ఎక్కడైనా అమ్మడం గానీ సరఫరా చేయడం గానీ జరిగితే వెంటనే వారిపై తగిన చర్యలను తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా యువత విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్,మత్తు పానీయాలకు అలవాటు పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాలు మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు పిల్లలు ఎక్కువ శాతం మత్తుపదార్థాలకు బానిసగా మారుతున్నారని వారి యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అంతే కాకుండా వారి యొక్క హక్కులను మనమే కాలరాస్తున్నామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లల యొక్క హక్కులను కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని ఎవరైనా పిల్లలకు బలవంతంగా అలవాటు చేసిన లేదా ఎవరైనా దుకాణదారులు అమ్మినా కూడా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మత్తు పదార్థాలు తీసుకున్నటువంటి పిల్లలని శిక్షణ ఇవ్వడం జరిగింది.మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీసుకురావాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి,ఎస్బి డిఎస్పి రవీంద్ర కుమార్, సి.బి.,డి సి ఆర్బి, ఇన్స్పెక్టర్లు రాజశేఖర్‌రాజు,శ్రీనివాస్,సిఐలు,ఎస్ఐలు,సిడిపిఓ సూపర్వైజర్స్ సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











